సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 25 డిసెంబర్ 2024

పేజీలు 8




## కరెంట్ అఫైర్స్ 2024 ప్రత్యేక సంచిక































కరెంట్ అఫైర్స్

# రౌండప్-2024

# అంతర్జాతీయం

రౌండప్ 2024

ఏపీపీఎస్సీ/టీజీపీఎస్సీ, గ్రూప్–**1**, **2**, జె.ఎల్ వంటి పోటీ పరీక్షలతోపాటు డీఎస్సీ, ఎస్.ఐ.ఆఫ్ పోలీస్, ఆర్.ఆర్.బి, ఎస్ఎస్‌సి, బ్యాంక్ తదితర పోటీ పరీక్షలలోనూ, ఎడ్‌సెట్, లా సెట్ వంటి ఎంట్రన్స్ పరీక్షలలో జనరల్ స్టడీస్‌లో 'కరెంట్ అఫైర్స్' అభ్యర్థి విజయావకాశాలను నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. **2024** సంవత్సరం ముఖ్య సంఘటనలను పోటీ పరీక్షల దృష్ట్యా రౌండప్ **2024** పేరుతో అందిస్తున్నాము.

- ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు తమ లిస్టులో లక్షద్వీప్‌ను చేర్చు కోవాలని సూచిస్తూ ఫొటోలను షేర్ చేశారు. ఈ పోస్ట్‌పై మాల్దీవుల మంత్రులు అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. ప్రధానిని ఇజ్రాయెల్ పప్పెట్‌గా అభివర్ణిస్తూ ఓ మంత్రి దుర్భాషలు చేశారు. భారత్‌ను ఆవు పేడతో పోల్చారు. దీనిపై దుమారం రేగింది.
- బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్, శివసేన ఎంపీ శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, బీజేపీ ఎంపీ సుధీర్ గుప్తా, ఎన్సీపీ ఎంపీ అమోల్ రాంసింగ్ కొల్హే, కాంగ్రెస్ ఎంపీ రాజ్ శర్మ సహా ఐదుగురు లోక్‌సభ సభ్యులు ఈ ఏడాది సంసద్రత్న అవార్డులకు ఎంపికయ్యారు. ఎంపీల సమగ్ర పనితీరును పరిశీలించి పార్లమెంట్‌లో ప్రతిభ కనబర్చిన సభ్యులను ప్రతి ఏడాది ఈ అవార్డుకు ఎంపిక చేస్తారు. చెన్నైకు చెందిన ప్రైమ్ ఫౌండేషన్ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో 2010లో ఆయన చేతుల మీదుగానే ఈ అవార్డులను ప్రారంభించింది.
- అంతరిక్ష పరిశోధనలో మరో ప్రతిష్టాత్మక మిషన్ 'గగన్‌యాన్'ను 2025లో చేపడుతున్నట్టు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. తుది ప్రయోగానికి ముందు రోబో 'వ్యోమిత్ర'ను రోదసిలోకి పంపుతారు.
- మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన తమిళనాడు మంత్రి వీ సెంథిల్‌బాలాజీని క్యాబినెట్ నుంచి తొలగించేలా ఆదేశాలివ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి ప్రతిపాదన లేకుండా ఓ మంత్రిని గవర్నర్ తొలగించడం సాధ్యం కాదని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం మౌఖికంగా చెప్పింది.
- సూర్యుడిని అధ్యయనం చేసేం దుకు రోదసిలోకి పంపిన ఆదిత్య ఎల్1 లక్ష్యాన్ని చేరు కుంది. శాటిలైట్‌ను తుది కక్ష్య లోకి ప్రవేశపెట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు చేపట్టిన కీలక విన్యాసం విజయవంతమైంది. గత ఏడాది సెప్టెంబర్ 2న సూర్యుడి దిశగా మొదలైన ఆదిత్య ప్రయాణం, దాదాపు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో వున్న లగ్రాంజ్ పాయింట్‌ను చేరుకుంది. 126 రోజుల తర్వాత హ్యాలో కక్ష్యలోకి ప్రవేశించింది.
- 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' కమిటీకి నేతృత్వం వహిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దానిపై ప్రజలు సలహాలు, సూచనలు పంపాలంటూ విజ్ఞప్తి చేశారు.
- భారత ఆర్థిక వృద్ధి 2024లో 6.2 శాతంగా ఉంటుందని యూఎన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్స్ తన రిపోర్టులో తెలిపింది.
- మహారాష్ట్ర తొలి మహిళా డీజీపీగా రష్మీ శుక్లా నియమితులయ్యారు.
- ఇస్రో భారీ సమాచార ఉపగ్రహం 'జీశాట్–20' ప్రయోగాన్ని నిర్వహించేందుకు అమెరికన్ ప్రైవేట్ సంస్థ 'స్పేస్ ఎక్స్' సహాయం తీసుకుంటోంది.
- హిట్ అండ్ రన్ కేసుల్లో కొత్త చట్టం ప్రకారం శిక్షను పదేళ్లకు పెంచారు.
- కర్ణాటక శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన రామ్ లల్లా విగ్రహం అయోధ్య మందిరంలో ప్రతిష్టించనున్నారు.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతన చెల్లింపులు ఈ ఏడాది జనవరి 1 నుంచి ఆధార్ ఆధారిత(ఏబీపీఎస్) విధానంలో జరగనున్నాయి.
- ప్రభుత్వ సేవల డిజిటల్ యాక్సెస్ కోసం రూపొందించిన కే-స్మార్ట్ యాప్‌ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు
- 2024 సంవత్సరం తొలిరోజునే భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎక్స్‌పోశాట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అంతరిక్ష ప్రయోగాల్లో అత్యంత క్లిష్టమైన కృష్ణ బిలాల (బ్లాక్‌హోల్) అధ్యయనమే లక్ష్యంగా పీఎస్ఎల్వీ-సీ58 రాకెట్‌ను ప్రయోగించింది.
- మహారాష్ట్రలో నిర్మితమైన దేశంలోనే అతి పొడవైన సముద్రపు వంతెనను ప్రధాని మోదీ జనవరి 12న ప్రారంభించారు. 21.8 కిలోమీటర్ల పొడవుండే ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్(ఎంటీహెచ్ఎల్) ముంబైలోని సేవ్రి, రాయగఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతుంది. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ వంతెనకు మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పేరుమీదుగా 'అటల్ సేతు' అని నామకరణం చేశారు.
- కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర పేరుతో మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు పాదయాత్ర చేయనున్నారు. డిసెంబరు 14న మణిపూర్‌లోని థౌబల్ జిల్లాలో యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ యాత్ర మార్చి 20న ముంబైలో ముగుస్తుంది.
- 2023 మార్చి 31 నాటికి దేశంలో ఎక్కువ ప్రైవేట్ కార్లు ఉన్న నగరంగా (23.1 లక్షలు) బెంగళూరు ఘనత దక్కించుకుంది. ఢిల్లీ 20.7 లక్షల ప్రైవేట్ కార్లతో 2వ స్థానానికి పడిపోయింది.




- కరోనా నివారణలో అద్భుత ఔషధంగా ప్రచారం చేయబడిన హైడ్రాక్సీ క్లోరోక్విన్ మందు వినియోగం వల్ల మరణాల రేటు 11 శాతం వరకు పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్‌వో) మాజీ చీఫ్ సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్ పేర్కొన్నారు.
- స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులలో ఆల్ ఇండియా ర్యాంకుల్లో ఇండోర్, సూరత్ సిటీలు ఫస్ట్ ప్లేస్ గెలుచుకున్నాయి. ఇండోర్‌కు మొదటిస్థానం రావడం ఇది ఏడోసారి. నవీ ముంబై ఈసారి మూడో స్థానంలో నిలుచుకున్నది. బెస్ట్ పర్ఫార్మింగ్ స్టేట్స్ జాబితాలో మహారాష్ట్ర ఫస్ట్ ర్యాంక్ గెలుచుకున్నది.
- మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే వర్గమే నిజమైన శివసేన అని ఆ రాష్ట్ర స్పీకర్ రాహుల్ నార్వేకర్ తెలిపారు.
- 2027–28 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్లకుపైగా జీడీపీతో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవరించనుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.
- ప్రముఖ గాయకుడు, హిందూస్థానీ సంగీతకారుడు ఉస్తాద్ రషీద్ ఖాన్(55) కన్నుమూశారు.
- మొజాంబిక్ అధ్యక్షుడు ఫిలిప్ జసింటో నుయిషీతో ప్రధాని నరేంద్రమోదీ భేటీ అయ్యారు.
- దేశీయ రైఫిల్ 'ఉగ్రం'ను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆవిష్కరించింది.
- మహిళల టీ20 క్రికెట్‌లో 1,000 పరుగులు పూర్తి చేసుకోవడంతో పాటు వంద వికెట్లు తీసిన తొలి భారత క్రికెటర్‌గా దీప్తి రికార్డు నెలకొల్పింది.
- కొత్త తరం ఆకాశ్–ఎన్‌జీ క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరంలోని చాందీపూర్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్ష చేశారు.
- భూ కుంభకోణానికి సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జార్కండ్ సీఎం హేమంత్ సోరెన్‌పై ఈడీ విచారణ మొదలైంది
- ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.
- ప్రపంచ సుందరి పోటీలకు ఈసారి భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత్‌లో ఈ పోటీలు ఢిల్లీ, ముంబై వేదికగా జరుగుతాయి.
- తమిళనాడు రాజధాని చెన్నైలో 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2023 ప్రారంభమయ్యాయి.
- బోయింగ్ నూతన గ్లోబల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ బెంగళూర్‌లో ప్రారంభించారు.
- తల్లిదండ్రుల నుంచి మనోవర్తి (మెయింటెనెన్స్) కోరే హక్కు పెండ్లి కాని కూతురికి ఉంటుందని అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది.
- ఆధార్ కార్డుపై ఉన్న పుట్టిన తేదీని 'జనన ధ్రువీకరణ'కు పరిగణనలోకి తీసుకోబోమంటూ ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) ప్రకటించింది.
- శ్రీరామ జన్మభూమి ఆలయం పై రూపొందించిన స్మారక పోస్టల్ స్టాంప్‌లను ప్రధాని మోదీ విడుదల చేశారు.
- ఎయిర్ ఇండియా సంస్థ తన దళంలోకి ఎయిర్‌బస్ ఏ350ని చేర్చింది.
- దేశంలో ధనిక రైతులపై పన్ను విధించటం సబబేనని రిజర్వ్‌బ్యాంకు మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సభ్యురాలు అషిమా గోయల్ అన్నారు.
- జాబిల్లి దక్షిణ ధ్రువంపై దిగిన విక్రమ్ ల్యాండర్‌లోని 'ది లేజర్ రెట్రో రిఫ్లెక్టర్ ఎరే(ఎల్ఆర్ఏ) పరికరం చంద్రుడి దక్షిణ ధ్రువంపై లొకేషన్ మార్కర్‌గా పని చేస్తున్నట్టు ఇస్రో తెలిపింది.
- సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ) చీఫ్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి దల్జీత్ సింగ్ చౌదరిని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఈ ఏడాది మార్చి నాటికి బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులను ఎగుమతి చేయనున్నది.
- సుప్రీంకోర్టు ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ వజ్రోత్సవాలను ప్రారంభించారు. అదేవిధంగా సుప్రీంకోర్టు కొత్త వెబ్‌సైట్‌ను కూడా ప్రధాని ప్రారంభించారు.
- 'టైమ్ ఔట్' విడుదల చేసిన ప్రపంచంలో టాప్–50 నగరాల జాబితాలో ముంబై పన్నెండో స్థానంలో ఉంది. భారత్ నుంచి చోటు దక్కించుకున్న ఏకైక నగరం ముంబై మాత్రమే
- ఔరంగ బ్రిడ్జ్‌ను గుజరాత్‌లో నిర్మించారు. బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా దీన్ని కట్టారు.
- బీహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్(1924–1988)కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ఆయన శత జయంతి వేళ దేశ అత్యున్నత పురస్కారానికి ఎంపికయ్యారు.
- అయోధ్యలో కొలువుదీరిన రామ్‌లల్లా విగ్రహాన్ని 'బాలక్ రామ్'గా పిలువనున్నారు.
- దేశంలో పర్యాటక రంగాన్ని పెంచేందుకు భారత్–శ్రీలంక మధ్య కొత్తగా వంతెనను నిర్మించాలని కేంద్రం ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ వంతెనను భారత్‌లోని ధనుష్కోడి నుంచి శ్రీలంకలోని తలైమన్నార్‌ను కలిపేలా సముద్రంపై 23 కిలోమీటర్ల పొడవున వంతెన నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.
- రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో అందరూ మహిళలే ఉన్న పటాలం పాల్గొంది. ఈ తొలి ఆల్–విమెన్ కాంటింజెంట్‌కు కంటి వైద్యురాలు, మేజర్ శ్రిష్ఠి ఖుల్లర్ నేతృత్వం వహించనున్నారు.
- సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి ఫాతిమా బీవీ, నటులు మిథున్ చక్రవర్తి, విజయకాంత్, చిరంజీవి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడిని పద్మ భూషణ్ వరించింది.
- 'ప్రధాన మంత్రి సూర్యోదయ యోజన'ను ప్రారంభిస్తున్నట్టు ప్రధాని మోదీ తెలిపారు. కోటి ఇళ్లపైన రూఫ్‌టాప్ సోలార్‌ను అమర్చాలనేది దీని లక్ష్యం.
- ఆర్టికల్ 370 రద్దు అనంతరం జమ్ము కశ్మీర్‌లో శాంతి, భద్రతల విషయంలో నూతన శకం ఆరంభమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
- అస్సాం లోని కాజిరంగా నేషనల్ పార్క్ లో అరుదైన గోల్డెన్ టైగర్ (బంగారు వర్ణపు పులి) కనిపించింది.
- భారత రిపబ్లిక్ డే వేడుకలలో కర్తవ్యపథ్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ గణతంత్ర వేడుకలకు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మాక్రాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ సంప్రదాయ బగ్గీలో వేదిక వద్దకు చేరుకున్నారు. దాదాపు 40 ఏళ్ల తర్వాత గణతంత్ర వేడుకల్లో ఈ బగ్గీని వినియోగించారు.
- భారత ప్రజాస్వామ్యం ఎంతో పురాతనమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నారు. అందుకే భారత్‌ను ప్రజాస్వామ్యానికి తల్లి అని అంటారని పేర్కొన్నా
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జ్ఞానవాపి మసీదులో పురాతన హిందూ దేవాలయం స్థానంలోనే జ్ఞానవాపి మసీదును నిర్మించారని భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) తేల్చింది.
- మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ల ఉద్యమ డిమాండ్లకు ప్రభుత్వం అంగీకారం తెలపటంతో ఉద్యమకారుడు మనోజ్ జరాంగే నిరసన దీక్షను విరమించారు.
- భార్యాభర్తలైన ఇద్దరు ఆర్మీ ఆఫీసర్లు మేజర్ జెర్రీ బ్లెయిజ్, కెప్టెన్ సుప్రీత కర్తవ్య పథ్ వద్ద నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌లో పాల్గొన్నారు. ఇలా భార్యాభర్తలిద్దరూ రిపబ్లిక్ డే వేడుకల పరేడ్‌లో పాల్గొనడం ఇండియన్ ఆర్మీలో ఇదే తొలిసారి.
- పంజాబ్ గవర్నర్, ఛండీగఢ్ అడ్మినిస్ట్రేటర్ బన్వరిలాల్ పురోహిత్ రాజీనామా చేశారు.
- ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోను ఉద్దేశించి మాట్లాడుతూ భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. గత పదేండ్లలో దేశంలో దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా పురోగమిస్తుందని అన్నారు.
- మనీ లాండరింగ్ కేసులో జార్కండ్ సీఎం హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన రాజీనామా చేశారు. జేఎంఎం ఉపాధ్యక్షుడు చంపాయ్ సోరెన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

# అంతర్జాతీయం

రౌండప్ 2024

- భారత్‌లో 2022లో కొత్తగా 14.1 లక్షల క్యాన్సర్ కేసులు నమోదు అయ్యాయి. ఆ ఏడాది సుమారు 9.1 లక్షల మంది ఆ వ్యాధి వల్ల మరణించారు. ఎక్కువ శాతం భారతీయుల్లో రొమ్ము క్యాన్సర్ ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.
- ఉత్తర ప్రదేశ్‌లోని జ్ఞానవాపి మసీదు సెల్లార్‌లో ఉన్న హిందూ దేవతా విగ్రహాలకు 31 ఏళ్ల తర్వాత పూజలు పునఃప్రారంభమయ్యాయి.
- గ్లోబల్ కరప్షన్ ఇండెక్స్‌లో భారత్ 93వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 85వ ర్యాంకులో నిలిచింది.
- దేశంలో మొత్తం 718 మంచు చిరుతలు ఉన్నట్లు 'వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా' తొలిసారి నిర్వహించిన శాస్త్రీయ గణనలో తేలిందని కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ తెలిపింది.
- దేశంలోని 41 శాతం మంది జనాభా వంటకు ఇంధనంగా ఇప్పటికీ కట్టెలు, ఆవు పేడ వంటి ఇతర బయోమాస్ పదార్థాలను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనం పేర్కొన్నది.
- తమిళనాట ప్రముఖ యువ హీరో విజయ్.. తమిళగ వెట్రి కళగం (తమిళనాడు విజయం పార్టీ) పేరుతో పార్టీ ప్రారంభిస్తున్నానని తెలిపారు.
- వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకే తరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లు (యూసీసీ) కు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దీంతో యూసీసీ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలిచింది.
- కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 మధ్యంతర బడ్జెట్‌కు లోక్‌సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది
- ఎన్సీపీ అధినేత శరద్ పవార్ పార్టీ పేరు మారింది. ఇక నుంచి తమ పార్టీ పేరును 'ఎన్సీపీ- శరద్‌చంద్ర పవార్'గా మారుస్తున్నట్టు ఆయన తెలిపారు.
- భారత్‌లో టీబీ.. కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. 2015 కేసుల సంఖ్య మిలియన్ వరకు ఉండగా.. 2023 నాటికి 0.26 మిలియన్లకు తగ్గింది.
- మథురలోని శ్రీకృష్ణ జన్మభూమి కాంప్లెక్స్‌లో ఒక ఆలయాన్ని మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ధ్వంసం చేసి, దానిపై మసీదు నిర్మించాడని 1920 నాటి బ్రిటిష్ ప్రభుత్వ గెజిట్ రికార్డులు చెబుతున్నాయని ఆగ్రా పురావస్తుశాఖ ఒక ఆర్టీఐ సమాధానంలో వెల్లడించింది. అయితే ఏఎస్ఐ తన సమాధానంలో 'శ్రీకృష్ణ జన్మభూమి' అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు
- కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షల్లో అక్రమాలను అరికట్టేందుకు రూపొందించిన పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) బిల్లు -2024ను లోక్‌సభ ఆమోదించింది. పేపర్ లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లు తెరిచినా గరిష్ఠంగా పదేళ్ల జైలు, కోటి రూపాయల దాకా జరిమానా విధిస్తారు.
- టైఫాయిడ్ జ్వరంపై హైదరాబాద్ ఫార్మా దిగ్గజం భారత్ బయోటెక్ తయారుచేసిన టైఫాయిడ్ కంజుగేట్ వ్యాక్సిన్ సమర్థంగా పనిచేస్తున్నదని నిర్ధారించారు.
- ఐఐటీ, కాన్పూర్ దేశంలోనే మొట్టమొదటి హైపర్‌వెలాసిటీ ఎక్స్‌పాన్షన్ టన్నెల్ టెస్ట్ ఫెసిలిటీని నిర్మించి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్ష విజయంతో అధునాతన హైపర్‌సానిక్ టెస్టింగ్ సామర్థ్యం కలిగిన దేశాల సరసన భారత్ నిలిచింది. ఎస్2 అని పిలిచే ఈ సదుపాయానికి జిగర్తాండ అనే మారుపేరు కూడా ఉన్నది.
- 2022-23 ఆర్థిక సంవత్సరంలో కేంద్రంలోని అధికార బీజేపీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో దాదాపు రూ.1,300కోట్ల విరాళాలు వచ్చాయి. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో అధిక విరాళాలు పొందిన పార్టీగా బీజేపీ నిలిచింది.
- 2070 నాటికి భారత్ నెట్ జీరో ఎమిషన్ (కర్బన ఉద్గారాలు)స్థాయికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకొన్నదని నిర్మలాసీతారామన్ తెలిపారు.
- ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది.
- ప్రధాని నరేంద్ర మోదీ కొత్తగా ఉచిత విద్యుత్ పథకం పీఎం సూర్య ఘర్ : బిజ్లీ ముఫ్త్ యోజన పథకాన్ని ప్రకటించారు. ఈ పథకం ద్వారా ప్రజలకు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తారు.
- భారత్‌కు చెందిన యూపీఐ ఆధారిత చెల్లింపులు శ్రీలంక, మారిషస్ దేశాల్లో ప్రారంభం అయ్యాయి.
- దేశంలో అత్యంత ప్రజాధరణ కలిగిన ముఖ్యమంత్రిగా ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ నిలిచారు.
- మధ్యప్రదేశ్ తులసీపీఠం వ్యవస్థాపకులు, ఆధ్యాత్మిక వేత్త రామభద్రాచార్య, ప్రముఖ ఉర్దూ కవి, హిందీ సినీ గేయ రచయిత గుల్జార్‌లను జ్ఞానపీఠ్ పురస్కారం వరించింది.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శ్రీహరి కోట నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. మూడో తరం వాతావరణ శాటిలైట్ 'ఇన్‌శాట్-3డీఎస్'ను భూకక్ష్య లో ప్రవేశపెట్టేందుకు ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. 'నాటీ బాయ్' అని శాస్త్రవేత్తలు ముద్దుగా పిలిచే 2,274 కిలోల బరువు గల ఇన్‌శాట్-3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ రాకెట్ నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టనున్నది.వాతావరణ పరిశీలనను మెరుగు పరచడానికి, భూమి, సముద్ర ఉపరితలాల్ని పర్యవేక్షించడానికి ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు.
- అధిక రెజల్యూషన్ గల ఫొటోలు తీసే ఇస్రో రెండో తరంలోని మొదటి ఉపగ్రహమైన కార్టోశాట్-2ను విజయవంతంగా భూ వాతావరణంలోకి తీసుకొచ్చినట్టు ఆ సంస్థ వెల్లడించింది



- రేడియో ప్రెజెంటర్ సయానీ ముంబైలో కన్నుమూశారు. అమీన్ సయానీ 50 వేలకు పైగా రేడియో కార్యక్రమాలు నిర్వహించి రేడియో మ్యాస్ట్రోగా పేరు తెచ్చుకున్నారు.
- భారత న్యాయవ్యవస్థలో భీష్మ పితామహుడిగా పేరు గడించిన ప్రముఖ న్యాయవాది ఫాలీ ఎస్ నారీమన్ (95) కన్నుమూశారు.
- జమ్ములో ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింకుపై నిర్మించిన దేశంలోనే అత్యంత పొడవైన రైలు సొరంగాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.
- విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా వర్గానికి పది శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మహారాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.
- జైన మతానికి చెందిన ప్రఖ్యాత ధర్మకర్త జైన మత 108వ గురువు, నగ్న ముని ఆచార్య విద్యాసాగర్ జీ మహరాజ్ తుదిశ్వాస విడిచారు.
- మహారాష్ట్ర మాజీ సీఎం మనోహర్ జోషి కన్నుమూశారు. ఆయన వయసు 86 ఏళ్లు. 1995 నుంచి 1999 వరకు మహారాష్ట్ర సీఎంగా, 2002 నుంచి 2004 వరకు లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు.
- దేవాలయాలపై పన్ను విధించే బిల్లును కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. దీని ప్రకారం రూ. కోటి కంటే ఎక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలు తమ ఆదాయంలో పది శాతం ప్రభుత్వానికి చెల్లించాలి.
- మైతీ వర్గీయులను ఎస్టీల జాబితాలో చేరుస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వును మణిపూర్ హైకోర్టు రద్దు చేసింది.
- ఇండియన్ పీనల్ కోడ్‌తో పాటు బ్రిటిష్ హయాం నాటి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ లను కేంద్రం ఇటీవల రద్దు చేసింది. ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో ది భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లును తీసుకొచ్చింది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023' బిల్లును, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో కొత్త చట్టం కోసం 'ది భారతీయ సాక్ష్య బిల్లు 2023'ను రూపొందించింది. ఆ మూడు బిల్లులో పార్లమెంట్‌లో పాసయ్యాయి. జూలై ఒకటో తేదీ నుంచి ఆ కొత్త న్యాయ చట్టాలు అమలవుతాయి.
- శరద్ పవార్ తన వర్గం నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కొత్త గుర్తుగా 'బూర ఊదుతున్న మనిషి' ని ఎంచుకున్నారు. శరద్ చంద్ర పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ని ఆయన సోదరుడి కుమారుడు అజిత్‌పవార్ చీల్చాడు. న్యాయస్థానం చివరకు అజిత్ పవార్ వర్గానిదే అసలైన ఎన్సీపీగా నిర్ధారిం చింది. దాంతో ఎన్సీపీ పాత గుర్తు అయిన గోడ గడియారం అజిత్ పవార్ వర్గానికి సొంతమైంది.
- ఆదిత్య-ఎల్1 ఉపగ్రహంలోని 'ప్లాస్మా ఎనలైజర్ ప్యాకేజీ ఫర్ ఆదిత్య (పాపా)' పేలోడ్ విజయవంతంగా పనిచేస్తున్నదని ఇస్రో తెలిపింది.
- ప్రధాని నరేంద్ర మోదీ ద్వారకలో అతిపెద్ద ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ్ 'సుదర్శన సేతు' ను ప్రారంభించారు.
- గత ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా 275 కస్టడీ రేప్ కేసులు నమోదయ్యాయి. జైలులో మహిళా ఖైదీలపై అత్యాచార కేసులకు సంబంధించి ఉత్తరప్రదేశ్ , మధ్యప్రదేశ్ తొలి రెండు స్థానాలలో ఉన్నాయి.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో త్వరలో చేపట్టనున్న గగన్‌యాన్ యాత్ర ద్వారా అంతరిక్షంలోకి వెళ్లే వ్యోమగాములు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లాను ప్రధాని నరేంద్రమోదీ దేశానికి పరిచయం చేశారు.
- జాతీయ పౌరుల రిజిస్టర్(ఎన్ఆర్‌సీ)ని తమ రాష్ట్రంలో అమలు చేయాలని మణిపూర్ శాసన సభ మరోసారి తీర్మానం చేసింది.
- కోల్‌కతాకు చెందిన భరతనాట్య, కూచిపూడి నృత్య కళాకారుడు అమర్‌నాథ్ ఘోష్‌ను అమెరికాలో దుండగులు కాల్చిచంపారు.
- ఖనిజాల హక్కులపై పన్ను విధించే అధికారాన్ని భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వలేదని, ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఇచ్చిందని సుప్రీంకోర్టు పేర్కొంది.
- దేశంలో చిరుతల సంఖ్య(అంచనా) పెరిగింది. 2018లో దేశ వ్యాప్తంగా 12,852 చిరుతలుండగా 2022 నాటి ఆ సంఖ్య 13,874కు చేరుకున్నది.
- దేశంలో 2029 నుంచి లోక్‌సభతోపాటే అన్ని రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వానికి లా కమిషన్ సిఫారసు చేసింది.
- ఒక అపరిచిత మహిళను 'డార్లింగ్' అని పిలవడం లైంగిక వేధింపుల కిందకే వస్తుందని, చట్ట ప్రకారం నిందితుడు శిక్షార్హుడేనని కలకత్తా హైకోర్టు స్పష్టంచేసింది.
- ప్రసిద్ధ గాయకుడు, భగవద్గీత గాన, ప్రవచన, ప్రచారకర్త, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎల్‌వీ గంగాధరశాస్త్రికి కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది.
- ప్రసిద్ధ కూచిపూడి కళాకారులు రాజారెడ్డి, రాధారెడ్డిలను అకాడమీ రత్నలుగా సంగీత నాటక అకాడమీ ఎంపిక చేసింది.
- ప్రముఖ కర్ణాటక సంగీత కళాకారిణి శ్వేతాప్రసాద్ 2022-23 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్‌కు ఎంపికయ్యారు.
- బీఎస్ఎఫ్ దళంలో తొలి మహిళా స్నైపర్‌గా సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్ కుమారి గుర్తింపు పొందారు.
- దేశంలోనే మొట్టమొదటి నదీ గర్భ మెట్రో మార్గాన్ని ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ప్రారంభించారు. హౌరా మెట్రో స్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్. ఇది భూ ఉపరితలానికి 32 మీటర్ల లోతులో ఉంటుంది.
- దేశంలో ప్రభుత్వ సారథ్యంలోని తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం సీస్పేస్ (CSpace)ను కేరళ సీఎం పినరయి విజయన్ ప్రారంభించారు.
- కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత చాట్‌జీపీటీకి పోటీగా దేశీయంగా అభివృద్ధి చేసిన భారత్‌జీపీటీ 'హనుమాన్' త్వరలో అందుబాటులోకి రానున్నది. ఈ లాంగ్వేజ్ మాడల్ తెలుగు, హిందీ, తమిళం సహా 11 దేశీయ భాషల్లో సేవలందిస్తుంది.
- దేశంలోనే మొదటి జెనరేటివ్ ఏఐ టీచర్‌ను కేరళలోని ఓ స్కూల్ తమ విద్యార్థుల కోసం తీసుకొచ్చింది. తిరువనంతపురం కేటీసీటీ ఉన్నత పాఠశాలలో హ్యూమనాయిడ్ ఏఐ టీచర్ 'ఐరిస్'ను ఆవిష్కరించారు. రోబోటిక్స్, జెనరేటివ్ టెక్నాలజీని ఉపయోగించి 'మేకర్‌ల్యాబ్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.
- వ్యూహాత్మక నౌకా స్థావరమైన ఐఎన్ జటాయును లక్షద్వీప్ దీవుల్లోని మినీకాయ్ ద్వీపంలో భారత ప్రభుత్వం ప్రారంభించింది.
- సమాజ సేవకురాలు, రచయిత్రి సుధామూర్తిని రాజ్యసభ ఎంపీగా రాష్ట్రపతి ముర్ము శుక్రవారం నామినేట్ చేశారు. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి సుధామూర్తి
- కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ తన పదవికి రాజీనామా చేశారు.
- సముద్రంపై సైనిక గస్తీలో అత్యంత కీలకమైన మానవ రహిత వాహనం 'హీవ్' (అధిక సామర్థ్య స్వయం ప్రతిపత్తి జలాంతర్గ వాహనం) పరీక్షలు విజయవంతమయ్యాయని డీఆర్‌డీవో వెల్లడించింది. కొచ్చిలోని కొచిన్ షిప్‌యార్డ్ వద్ద నిర్వహించిన మొదటి 'ఉపరితల రన్'లో 'హీవ్' అన్ని రకాల లక్ష్యాల్ని పూర్తి చేసిందని డీఆర్‌డీవో తెలిపింది.
- మిజోరాం అసెంబ్లీకి తొలిసారిగా ఓ మహిళ స్పీకర్‌గా ఎంపికయ్యారు. జోరమ్ పీపుల్స్ మూవ్ మెంట్ నాయకురాలు, ఎమ్మెల్యే బారిల్ వన్నెహ సాంగిని మార్చి 7న జరిగిన అసెంబ్లీ సెషన్‌లో స్పీకర్‌గా ఎంపికయ్యారు.
- ద్వారకా ఎక్స్ ప్రెస్ 8 లైన్ల రహదారిను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఇది దేశంలోనే తొలి ఎలివేటెడ్ రోడ్. 8 లైన్ల రహదారితో దేశ రాజధాని ఢిల్లీ-గురుగ్రామ్ వద్ద రద్దీ తగ్గనుంది
- కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా నియమితులైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు సుఖ్‌బీర్ సింగ్ సంధూ , జ్ఞానేశ్ కుమార్ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టారు.
- జమిలి ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రిపోర్టును రాష్ట్రపతి ముర్ముకు అందజేశారు. మొదటగా లోక్‌సభ, అసెంబ్లీ లకు ఒకేసారి ఎన్నికలు నిర్వ హించాలి, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చాలి. ఒకవేళ హంగ్ ఏర్పడితే అప్పుడు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాలి.

సూర్య
బుధవారం | డిసెంబర్ 25 | 2024

# అంతర్జాతీయం

రౌండప్ 2024

- కేంద్ర ప్రభుత్వం పౌరసత్వ సవరణ చట్టం-2019 (సీఏఏ)ను అమల్లోకి తీసుకొచ్చింది.
- మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ పేరు మారింది. ఇక నుంచి ఆ నగరాన్ని పుణ్యశ్లోక్ అహల్యాదేవి నగర్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.
- హర్యానా సీఎం నాయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన బలపరీక్షలో నెగ్గారు.
- రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో త్రివిధ దళాలు 'భారత్ శక్తి' పేరిట విన్యాసాలు నిర్వహించాయి. దేశీయ ఆయుధ సామర్థ్యాన్ని చాటిచెప్పటం దీని లక్ష్యం.
- స్వదేశీ సాంకేతికతో భారత్ అభివృద్ధి చేసిన అగ్ని-5 క్షిపణి తొలి పరీక్ష విజయవంతమైంది.
- మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై గెలిచింది.
- ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారతరత్న అవార్డుల ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది.
- 2019 - 24 వరకూ ఐదేళ్ల పదవీకాలంలో కొన సాగిన 17వ లోక్‌సభకు సంబంధించిన సమాచా రాన్ని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ వెల్లడించింది. ఈ కాలంలో దిగువ సభ మొత్తం 15 సమావేశాలను నిర్వహించగా 55 రోజులు ఈ సమావేశాలు జరిగాయి. ఈ ఐదేళ్లలో మొత్తం 505 మంది ఎంపీలు సుమారుగా 92,271 ప్రశ్నలు సంధించారు. ఒక్కో సభ్యుడు సగటున 315 ప్రశ్నలు అడిగారు.
- రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి స్మరణానంద(95) కన్నుమూశారు.
- లధక్‌కు రాష్ట్ర హెూదా, గిరిజన హక్కుల పరిరక్షణ కోసం తలపెట్టిన 21 రోజుల ఆమరణ నిరాహార దీక్షను పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ విరమించారు.
- లోక్‌సభ సిట్టింగ్ ఎంపీల్లో 44 శాతం మంది అంటే 225 మందిపై క్రిమినల్ కేసులున్నాయని అసోసి యేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) అనే ఎన్జీవో వెల్లడించింది
- పీహెచ్‌డీ అడ్మిషన్లకు యూనివర్సిటీలు, ఉన్నత విద్యాసంస్థలు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించే అవసరం లేకుండా నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్) స్కోర్ ఆధారంగానే అడ్మిషన్లు కల్పించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్ణయించింది. 2024-25 నుంచే దీన్ని అమలు చేయాలని అన్ని విశ్వవిద్యాలయాలకు సూచించింది.
- 'ప్రస్తుతం ఇసుక కొరత, కార్బన్ డయాక్సైడ్ వ్యాప్తి పర్యావరణానికి ఇబ్బందిగా మారాయి. దీన్ని అధిగమించేందుకు కార్బన్ డయాక్సైడ్‌ను మట్టి, నిర్మాణ వ్యర్థాలతో కలిపి కొత్త పదార్థాన్ని రూపొంది నట్లు ఐఐఎస్‌కు చెందిన సెంటర్ ఫర్ సస్టయినబుల్ టెక్నాలజీస్ తెలిపింది. తాము అభివృద్ధి చేసిన ఈ పదార్థం నిర్మాణాల్లో 30 శాతం సిమెంట్ వాడకాన్ని, 50 శాతం ఇసుక వాడకాన్ని తగ్గిస్తుంది.
- ఇప్పటివరకు అమెరికాకు చెందిన నెట్‌వర్క్ టైమ్ ప్రొటోకాల్ ఆధారంగా పని చేస్తున్న భారత్‌లోని స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు ఇక నుంచి మన సొంత వ్యవస్థ ద్వారా పని చేయనున్నాయి. ఇందుకోసం ఇస్రో 'రుబీడియం అటామిక్ క్లాక్'ను అభివృద్ధి చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా వినియోగిస్తున్న అటామిక్ గడియారాల్లో సీసియం అణువులను ఉపయోగిస్తున్నారు. ఈ గడియారంలో రుబీడియం అణువులను వినియోగించారు.
- మైక్రోసాఫ్ట్ తన విండోస్, సర్ఫేస్ విభాగాల అధిపతిగా భారతీయ మూలాలున్న ఐఐటీ మద్రాస్ పూర్వ విద్యార్థి పవన్ దావులూరిని నియమించింది.
- ప్రపంచంలో మొట్టమొదటి ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'డెవిన్'కు పోటీగా భారత్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ డెవలపర్ వీహెచ్ ముఫీద్ ఓపెన్‌సోర్స్ ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ 'దేవిక'ను రూపొందించారు.
- అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన నూతన శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని ప్రైమ్'ను ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి రాత్రివేళ భారత్ విజయవంతంగా పరీక్షించింది.
- భారతదేశ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ హీరో ఆయుష్మాన్ ఖురానాను 'యూత్ ఐకాన్'గా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది.
- 2024లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని సమస్తీపుర్ స్థానం నుంచి పోటీచేస్తున్న 25 ఏంళ్ల శాంభవి చౌదరి అత్యంత పిన్న వయస్కురాలిగా నిలిచారు.
- ఫోర్బ్స్ ప్రపంచ కుబేరుల జాబితా లో 200 మంది భారతీయులకు చోటు దక్కింది. గతేడాది ఈ సంఖ్య 169 మంది మాత్రమే.
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ దేశీయ పరిజ్ఞా నంతో రూపొందించిన టీశాట్-1ఏ ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు.
- చిప్కో, సర్వోదయ ఉద్యమాల నేత, సామాజిక కార్యకర్త మురారి లాల్ (91) రుషికేశ్‌లోని ఎయిమ్స్ ఆస్పత్రిలో శ్వాస సంబంధిత అనారోగ్యానికి చికిత్స పొందుతూ కన్నుమూశారు.




**ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, అపర చాణక్యుడు, పాములపర్తి వెంకట నరసింహారావు, మాజీ ప్రధాని, రైతు నేత చరణ్‌సింగ్, బిహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్, బీజేపీ కురువృద్ధ నేత ఎల్‌కే ఆద్వానీ, విఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు స్వామినాథన్‌లకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది. ఒకే ఏడాది ఐదుగురికి దేశ అత్యున్నత పురస్కారం ప్రకటించటం ఇదే ప్రథమం.**

- భారత సైన్యం దేశీయంగా అభివృద్ధి చేసిన 'మ్యాన్ పోర్టబుల్ యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ సిస్టమ్'ను విజయవంతంగా పరీక్షించింది.
- ప్రపంచంలోని బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ అత్యుత్తమ విద్యాసంస్థల్లో ఐఐఎం-అహ్మదాబాద్ టాప్-25లో నిలిచింది. ఐఐఎం-బెంగళూరు, ఐఐఎం-కలకత్తా టాప్-50లో చోటు సాధించాయి.
- సరిహద్దు ఉగ్రవాదాన్ని మట్టుపెట్టేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు.
- భారత్‌లో బ్రిటీష్ హైకమిషనర్‌గా లిండి కామెరాన్ నియమితులయ్యారు.
- యునైటెడ్ నేషన్స్ పాపులేషన్ ఫండ్ (యూఎన్‌ఎఫ్‌పీఏ) నివేదిక ప్రకారం ప్రస్తుతం భారత దేశ జనాభా 144 కోట్లు. ఇందులో 0 నుండి 14 ఏళ్ల వయస్సులో ఉన్నవారు 24 శాతం మంది ఉన్నట్టు నివేదిక పేర్కొన్నది.
- 'స్కైట్రాక్స్' వరల్డ్ బెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ జాబితాలో 2024 సంవత్సరానికి గాను టాప్-100లో భారత్ నుంచి హైదరాబాద్(61వ ర్యాంక్), ఢిల్లీ, బెంగళూరు, ముంబయి విమానాశ్రయాలకు స్థానం దక్కింది.
- అయోధ్యలోని రామ మందిరంలో శ్రీరామనవమి రోజున బాలరాముడి నుదుటిపై 'సూర్య తిలకం'లా సూర్య కిరణాలు ప్రసరించాయి.
- రక్షణ రంగ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) నిర్వహించిన ఇండిజెనస్ టెక్నాలజీ క్రూయిజ్ మిస్సైల్ (ఐటీసీఎం) పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి ఈ పరీక్షను నిర్వహించారు. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ క్షిపణిని తయారు చేశారు. బెంగుళూరుకు చెందిన గ్యాస్ టర్బైన్ రీసర్చ్ ఎస్టాబ్లిష్మెంట్ ఈ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది.
- 2023లో ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే టాప్ టెన్ ఎయిర్ పోర్ట్స్ జాబితా లో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ పదో స్థానంలో నిలిచింది. ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ వెల్లడించిన నివేదిక ప్రకారం. 2023లో ఢిల్లీ ఎయిర్ పోర్టులో 7 కోట్లా 22 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. 2023లో అంతర్జాతీయంగా ప్రయాణించిన మొత్తం ప్రయాణికుల సంఖ్య దాదాపుగా 850 కోట్లుగా ఉన్నట్లు ఏసీఐ పేర్కొంది.
- భారత నౌకాదళ తదుపరి చీఫ్‌గా వైస్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠిని నియమించారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ నేవీ స్టాఫ్‌గా పనిచేస్తున్న త్రిపాఠి, వైస్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ స్థానంలో ఏప్రిల్ 30న బాధ్యతలు స్వీకరించనున్నారు.
- 'భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సాధికారిక సంస్థ' (ఐఆర్‌డీఏఐ) ఆరోగ్య బీమా పథకాలకు ప్రస్తు తం ఉన్న 65 ఏళ్ల వయో పరిమితిని తొలగించింది. తద్వారా ఇకపై 65 ఏళ్లకు పైబడిన వారు కూడా ఆరోగ్య బీమా చేసుకోవటానికి వీలవుతుంది. ఏప్రిల్ 1 నుంచే ఈ కొత్త నిర్ణయం అమల్లోకి వస్తుంది. ఫలితంగా ఇకపై అన్ని వయసుల వారికి సరిపోయే ఆరోగ్య బీమా పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలు తీసుకొస్తాయి. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు దీని వల్ల ప్రయోజనం కలుగుతుంది.
- 2026 నాటికి అమెరికన్ కంపెనీ ఆర్చర్ ఏవివే యషన్ భాగస్వామ్యంతో భారత్‌లో ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది.
- దొంగతనాలు, మోసాలు, ఆర్థిక నేరాలకు పాల్ప డుతూ 'ఇండియన్ చార్లెస్ శోభరాజ్'గా ముద్రపడిన ధనిరామ్ మిట్టల్ (85) మరణించాడు.
- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సహా పలువురికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మ పురస్కారాలు అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మ విభూషణ్ పురస్కారాన్ని వెంకయ్య నాయుడు, సులభ్ ఇంటర్నేషన్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం) సంబంధీకులు, ప్రముఖ భరత నాట్య నృత్యకారిణి పద్మా సుబ్రమణ్యం అందుకున్నారు. నటుడు మిథున్ చక్రవర్తి, గాయని ఉషా ఉతుప్, యూపీ మాజీ గవర్నర్ రామ్ నాయక్, పారిశ్రామికవేత్త సీతారామ్ జిందాల్ పద్మభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి నుంచి స్వీకరించారు. తెలంగాణలోని నారాయణపేటకు చెందిన బుర్ర వీణ వాయిద్య కళాకారుడు దాసరి కొండప్ప పద్మశ్రీ అందుకున్నారు. ఈ ఏడాది మొత్తం 132 పద్మ అవార్డులు ప్రకటించగా అందులో 5 పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని మోదీ తదితరులు హాజరయ్యారు
- మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో ముంబై పోలీసులు నటుడు సాహిల్ ఖాన్‌ను అరెస్ట్ చేశారు.
- రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ 17వ అధ్యక్షునిగా స్వామి గౌతమానందజీ మహారాజ్ (95) ఎన్నికయ్యారు. గత నెలలో స్వామి స్మరణానందజీ మహారాజ్ పరమపదించటంతో ఈ నియామకం జరిగింది.
- డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) అత్యంత తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను అభివృద్ధి చేసింది.
- పని ప్రదేశాల్లో మహిళల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'శిశు సంరక్షణ సెలవు' మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా పేర్కొన్నది.
- గ్రేటర్ చెన్నైలో వచ్చే ఏడాది మార్చి నుంచి ఎగిరే విద్యుత్ టాక్సీ సేవలు ప్రారంభం కానున్నాయి. దీని ద్వారా నగరం నుంచి 14 నిమిషాల వ్యవధిలో శివారు ప్రాంతమైన తాంబరం చేరుకోవచ్చు.
- ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేసిన లాంగ్ రేంజ్ సూపర్ సానిక్ 'రాంపేజ్' క్షిపణులను వాయుసేన, నౌకా దళాలకు అందజేశారు. దీంతో భారత యుద్ధ విమానాలకు మరో అస్త్రం జతపడినట్లైంది.
- ప్రపంచంలో అత్యంత పెద్ద క్రతువు లోక్‌సభ ఎన్నికల పరిశీలనకు 23 దేశాలకు చెందిన ఎన్నికల సంఘాల ప్రతినిధులు ఢిల్లీ చేరుకున్నారు.
- యూనిసెఫ్ (యునైటెడ్‌నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్) ఇండియా నేషనల్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటి కరీనా కపూర్‌ను నియమించింది.
- శ్రీ శారద మఠం, రామకృష్ణ శారద మిషన్ అధ్యక్షురాలు ప్రవ్రాజిక ఆనందప్రాణ మాతాజీ(98) కోల్‌కతాలో కన్నుమూశారు.
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలిసారిగా అయోధ్య రామాలయాన్ని దర్శించు కున్నారు.
- ఛత్తీస్‌గఢ్ ఉద్యమకారుడు, అడవులు, గిరిజన హక్కుల కార్యకర్త అలోక్ శుక్లా ఈ ఏడాదికి గాను ప్రతిష్ఠాత్మక గోల్డ్‌మ్యాన్ ఎన్విరాన్‌మెంటల్ పురస్కారానికి ('గ్రీన్ నోబెల్') ఎంపికయ్యారు.
- దేశంలోనే తొలిసారిగా షెడ్యూల్డ్ కులానికి చెందిన స్వామీజీ 'జగద్గురు' బిరుదు పొందారు. దేశంలోని 13 అఖాడాల్లో ఒకటైన జునా అఖాడా.. మహా మండలేశ్వర్ మహేంద్రానందగిరికి ఈ బిరుదును ప్రదానం చేసింది.
- భార్యతో అసహజ శృంగారాన్ని అత్యాచారంగా పరిగణించలేమని, మారిటల్ రేప్ అనడానికి ఆస్కారం లేదని మధ్యప్రదేశ్ హైకోర్టు స్పష్టం చేసింది.




# అంతర్జాతీయం

రౌండప్ 2024

- రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు ప్రచురించిన 'జస్ట్ ఏ మెర్సినరీ : నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్' పుస్తకంలో ఐఏఎస్ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు.
- కేరళలోని ఆలయాల్లో దేవతామూర్తులకు సమర్పించే నైవేద్యంతో పాటు భక్తులకు ఇచ్చే ప్రసాదంలో అరలి పుష్పాలను నిషేధించారు. అరలి పువ్వుల్లో విష పూరితమైన లక్షణాలున్నాయన్న ఆందోళన నేపథ్యంలో వాటిని నిషేధించారు. అరలి ని ఎక్కువగా అలంకరణ కోసం సాగు చేస్తున్నారు. అత్యంత విషపూరితమైన ఈ మొక్క ఆకులు, కాండం, పువ్వులు సహా అన్ని భాగాలు తీవ్రమైన విష ప్రభావం కలిగించే శక్తివంతమైన కార్డియాక్ గ్లైకోసైడ్‌ను కలిగి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.




- 'కరీనా కపూర్ ఖాన్స్ ప్రెగ్నెన్సీ బైబిల్' అనే పుస్తకం రాసిన బాలీవుడ్ నటి కరీనా కపూర్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.
- భారత ఫుట్‌బాల్ జట్టు దిగ్గజం సునీల్ ఛెత్రి కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు.
- జమ్ము కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ 2019లో కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ 2023 డిసెంబరు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.
- ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యవంతమైన మానవుల ఆయుః ప్రమాణాన్ని కొవిడ్-19 మహమ్మారి తగ్గించి నట్లు డబ్ల్యూహెచ్‌వో తెలిపింది. ఆయుర్దాయాన్ని పెంచేందుకు పదేళ్లలో సాధించిన ప్రగతిని కేవలం రెండేళ్లలో ఈ మహమ్మారి తుడిచి పెట్టేసింది.
- హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఫార్మా కంపెనీ, కొవిడ్ వ్యాక్సిన్ కొవాగ్జిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లాకు జాన్స్ హాప్‌కిన్స్ బ్లూమ్‌బర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారం 'డీన్స్ మెడల్' లభించింది.
- భారత్‌కు చెందిన 16 ఏండ్ల కామ్యా కార్తికేయన్ ఎవరెస్ట్ అధిరోహించి ఆ ఘనత సాధించిన అతిపిన్న వయస్కురాలైన భారతీయురాలిగా రికార్డులకెక్కింది.
- స్క్రిప్స్ స్పెల్లింగ్ బీ పోటీలో భారతీయ సంతతి విద్యార్థి బృహత్ సోమా విజేతగా నిలిచాడు.
- చెన్నైకు చెందిన స్టార్టప్ సంస్థ అగ్నికుల్ కాస్మోస్ 'అగ్నిబాణ్' రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈసబ్ ఆర్బిటల్ టెక్నాలజీ డెమాన్‌స్ట్రేటర్‌లో ప్రపంచంలోనే మొదటిసారిగా 3డీ ప్రింటెడ్ సెమీ-క్రయోజెనిక్ ఇంజిన్‌ను వినియోగించారు.
- గగనతలం నుంచి భూతలంపై లక్ష్యాల్ని ఛేదించగల రుద్ర క్షిపణి ప్రయోగాన్ని భారత్ విజయవంతంగా నిర్వహించింది.
- కేంద్రం పశ్చిమబెంగాల్‌లో పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలును ప్రారంభించింది.
- భారతీయ ఆర్మీ ఆఫీసర్ రాధికా సేన్‌కు కాంగోలో యూఎన్ పీస్‌కీపింగ్ మిషన్‌లో పనిచేసినందుకు ప్రతిష్ఠాత్మక మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డును ప్రదానం చేయనున్నారు.
- సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్లో అధికార సిక్కిం క్రాంతికారి మోర్చా(ఎస్‌కేఎం) 32స్థానాలకు గానూ 31 స్థానాలు కైవసం చేసుకోవటంతో ప్రస్తుత సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ మరోసారి అధికారం చేపట్టనున్నారు.
- అరుణాచల్‌ప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అధికార బీజేపీ 60 నియోజకవర్గాలకుగానూ 46 స్థానాల్లో విజయం సాధించింది
- లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో అధికార బీజేపీ కూటమి 292సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించాయి.
- ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి లోక్‌సభ స్థానంలో ప్రధాని నరేంద్రమోదీ వరుసగా మూడోసారి విజయం సాధించారు.
- ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఏర్పడిన మూడో ప్రభుత్వంలో 72 మంది కేంద్ర మంత్రులున్నారు. వీరిలో ఏడుగురు మహిళలున్నారు.
- కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోదీ ప్రభుత్వం పేదల కోసం 3 కోట్ల ఇళ్లను నిర్మిస్తారు. ప్రధాని మోదీ నివా సంలో జరిగిన తొలి కేబినెట్ సమావే శంలో ఈ మేరకు తొలి నిర్ణయం తీసుకున్నది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గ్రామీణ, పట్టణాల్లో మరో మూడు కోట్ల గృహాల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని మంత్రివర్గం ఆమోదించింది. బీజేపీ ప్రభుత్వం 2015-16 నుంచి ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని అమలు చేస్తుంది. ఈ పథకం కింద అర్హులైన గ్రామీణ, పట్టణ ప్రజలకు గృహాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందిస్తోంది. గత పదేళ్లలో ఈ పథకం కింద పేద కుటుంబాల కోసం 4.21 కోట్ల గృహాలను నిర్మించారు.
- సిక్కిం ముఖ్యమంత్రిగా 'సిక్కిం క్రాంతికారి మోర్చా అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణస్వీకారం చేశారు.




- డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సిరీస్ ది ట్రయల్ నటి నూర్ మాళవికా దాస్ (32) ఆత్మహత్యకు పాల్పడ్డారు.
- ఒడిశా తొలి ముస్లిం మహిళా ఎమ్మెల్యేగా సోఫియా ఫిర్దౌస్(32) చరిత్ర సృష్టించారు.
- సబ్-లెఫ్టినెంట్ అనామిక బీ రాజీవ్ ప్రతిష్ఠాత్మక 'గోల్డెన్ వింగ్స్'ను అందుకున్న భారత నౌకాదళంలో మెదటి మహిళా హెలికాప్టర్ పైలట్‌గా చరిత్ర సృష్టించారు.
- కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ(సీపీపీ) నేతగా సోనియా గాంధీ తిరిగి ఎన్నికయ్యారు.
- లోక్‌సభకు ఎన్నికైన 543 మంది ఎంపీల్లో సుమారు 46 శాతం మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయి.
- ప్రపంచంలోని టాప్-150 యూనివర్సిటీల్లో ఐఐటీ బాంబే, ఐఐటీ ఢిల్లీ స్థానం సంపాదించుకున్నాయి.
- 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలలో నోటా(నన్ ఆఫ్ ది ఎబౌ)కు 63,72,220 ఓట్లు పోలైనాయి.
- ఒడిశాలో దాదాపు 24 ఏళ్ల పాటు అధికారం చెలాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి బిజూ జనతాదళ్(బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్ అధికారం కోల్పోయారు.
- భారత సైన్యం ఆయుధ, రక్షణ వ్యవస్థ స్వావలంబనలో భాగంగా దేశీయంగా తొలిసారిగా అభివృద్ధి చేసిన సూసైడ్(ఆత్మాహుతి) డ్రోన్ 'నాగాస్త్ర-1' ఆర్మీ చేతికి అందింది. నాగాస్త్ర-1ను మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని సోలార్ ఇండస్ట్రీస్ కంపెనీ అభివృద్ధి చేసింది.'నాగాస్త్ర-1' బరువు బరువు- 9 కిలోలు, 1 కిలో పేలుడు పదార్థాలు మోసుకెళ్లే సామర్థ్యంగల దీని పరిధి- 15-30 కిలోమీటర్లు.
- ఒడిశా తొలి బీజేపీ సీఎంగా మోహన్ చరణ్ మాఝీ ప్రమాణ స్వీకారం చేశారు.
- కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు.
- తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీని కేంద్ర ప్రభుత్వం నియమించింది.
- సిక్కిం ముఖ్యమంత్రిగా 'సిక్కిం క్రాంతికారి మోర్చా (SKM)అధ్యక్షుడు ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణస్వీకారం చేశారు.
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 22 నుంచి ఆగస్టు 9 వరకు జరుగుతాయి.
- అరుణాచల్ ప్రదేశ్ సీఎంగా వరుసగా మూడోసారి బీజేపీ నాయకుడు పెమా ఖండూ ప్రమాణస్వీకారం చేశారు.
- ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్ పేరు జ్యోతిర్మఠ్‌గా మార్చారు.
- జాతీయ భద్రతా సలహాదారుగా అజిత్ దోవల్ ను మూడవసారి నియమించారు.
- ప్రపంచ ఆర్థిక వేదిక(డబ్ల్యూఈఎఫ్) విడుదల చేసిన లింగ వ్యత్యాస సూచీలో భారత్ 129వ స్థానంలో నిలిచింది.
- పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద వ్యవస్థగా ఎదిగింది, సోలార్ విద్యుత్ సామర్థ్యంలో నాలుగో స్థానంలో ఉంది.
- పునర్వినియోగ వాహక నౌక పుష్పక్ ల్యాండింగ్ ఎక్స్‌పరిమెంట్‌లో ఇస్రో మూడోసారి విజయన్ని సాధించింది. పుష్పక్ పూర్తిగా పునర్వినియోగ పరచ దగిన సింగిల్ స్టేజ్-టు-ఆర్బిట్ వాహనం. కర్ణాటకలోని చిత్రదుర్గ ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఈ ట్రయల్ ప్రయోగాన్ని నిర్వహించారు. దాదాపు 320 కిలో మీటర్ల వేగంతో నేల మీదకు దిగిన పుష్పక్ సొంతంగా రన్‌వే పై ల్యాండ్ అయింది.
- అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేసిన ఆలయ ప్రధాన పూజారి పండిట్ లక్ష్మీ కాంత్ దీక్షిత్ (86) కన్ను మూశారు.
- లోక్‌సభ ప్రొటెం స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్‌ను నియమించారు.
- ప్రపంచంలోనే ఎత్తైన చీనాబ్ రైల్వే బ్రిడ్జ్‌పై సంగల్‌దాన్ నుంచి రియాసి మధ్య ఓ ప్యాసింజర్ రైలును నడి ట్రయల్ రన్ నిర్వహించారు.
- కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా సృష్టించిన అందగత్తెల కోసం ప్రపంచంలోనే తొలిసారి నిర్వహించిన 'ఫ్యాన్‌వ్యూ'లో భారత ఏఐ అందగత్తె జారా శతావరి మిస్ ఏఐ టాప్-10లో నిలిచింది.
- 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన రోజును ఇకపై ఏటా 'రాజ్యాంగ హత్యా దినం'గా పాటించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు.
- 2060 నాటికి భారతదేశ జనాభా సుమారు 170 కోట్లు అవుతుందని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది.
- నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో(ఎన్‌సీఆర్‌బీ) విడుదల చేసిన నివేదిక ప్రకారం 2022 సంవత్సరంలో దేశంలో 1.71 లక్షల మంది ఆత్మహత్య చేసుకున్నారు
- బ్రిటన్ పార్లమెంట్ కు లీసెస్టర్ ఈస్ట్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందిన భారతీయ సంతతికి చెందిన శివానీ రాజా భగవద్గీతపై ప్రమాణం చేశారు.
- రామేశ్వరం నుంచి శ్రీలంక లోని మన్నార్ దీవిని కలుపుతూ సముద్రంలో ఉన్న 'రామ సేతు' వంతెన కు సంబంధించి పూర్తి మ్యాప్‌ను 'ఇస్రో' సైంటిస్టులు ఆవిష్కరించారు.
- హ్యారీపోటర్ ఫాంటసీ కథల్లోని 'సలాజర్ పిట్ వైపర్' అస్సాంలోని 'కజిరంగజాతీయ పార్క్'లో కనపడింది.
- మోసపూరిత ఫోన్‌కాల్స్, మొబైల్ సందేశాలను అరికట్టేందుకు 'చక్షు యాప్'ను ట్రాయ్ (టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా) ప్రారంభించింది.
- భారత పురుషుల జట్టు ప్రధానకోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్
- దేశంలో షెడ్యూల్ కులాల వారిపై 2022లో జరిగిన మొత్తం దౌర్జన్యం కేసులలో 97.7 శాతం కేసులు 13 రాష్ట్రాలలోనే చోటుచేసుకున్నాయి. వీటిలో యూపీ అగ్రస్థానంలో ఉండగా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు ప్రభుత్వ నివేదిక వెల్లడించింది.
- భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇథనాల్ ఉత్పత్తిదారు మరియు వినియోగదారు అని కేంద్ర ఆహార మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.
- వాతావరణ సూచనల ఖచ్చితత్వాన్ని మెరుగు పరచే 'అర్కా', 'అరుణిక' అనే హై పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు.
- తమిళనాడు సీఎం స్టాలిన్ తన మంత్రి వర్గంలో క్రీడల శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించారు.
- విక్రాంత్ మాస్సే నటించిన 12th ఫెయిల్ సినిమాను సుప్రీంకోర్టులో ప్రదర్శించారు.
- 'మన్ కీ బాత్' రేడియో ప్రోగ్రామ్ పదో సంవత్సరంలోకి అడుగుపెట్టింది.'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రతీనెల చివరి ఆదివారం ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' ప్రోగ్రాం ద్వారా ప్రధాని ప్రజలతో ఆ నెలలో జరిగిన అంశాలు, వివిధ రంగాల్లో భారతీయులు సాధించిన విజయాలు సహా అనేక విషయాలను ప్రజలతో పంచుకుంటారు.




దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు మొత్తం 7 దశలలో ఎన్నికలు జరిగాయి. అధికార బీజేపీ కూటమి 292 సీట్లు, కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి 234 సీట్లు సాధించగా మిగిలిన పార్టీలు 17 సీట్లు సాధించాయి.


సూర్య



# అంతర్జాతీయం

రౌండప్ 2024

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు ప్రత్యక్ష పన్ను వసూళ్లలో 19.54 శాతం పెరిగి రూ.5.74 లక్షల కోట్లు వసూలైనట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) వెల్లడించింది.
- యూపీఎస్‌సీ చైర్మెన్ మనోజ్ సోనీ రాజీనామా చేశారు. ఆయన 2023, మే 16వ తేదీన యూపీఎస్సీ చైర్మెన్‌గా ప్రమాణస్వీకారం చేశారు.
- ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన ప్రపంచ నేతగా (మోదీను ఫాలో అవుతున్నవారి సంఖ్య 10 కోట్లను దాటింది.) ప్రధాని మోదీ రికార్డు సృష్టించారు.



- రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలను విడదీసి 49 జిల్లాలతో 'భిల్ ప్రదేశ్'ను ఏర్పాటు చేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.
- ఛత్రపతి శివాజీ వినియోగించిన వ్యాఘ్ నఖ్ (పులిపంజా ఆకారంలో ఉండే ఆయుధం)లండన్ మ్యూజియం భారత్‌కు తీసుకు వచ్చారు.
- భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల థీమ్‌గా 'వికసిత్ భారత్'ను ఎంపిక చేసినట్లు అధికారులు ప్రకటించారు. 2047 నాటికి భారత్‌ను 'అభివృది చెందిన దేశం'గా మార్చే ధ్యేయంతో ఈ థీమ్‌ను రూపొందించారు.
- విదేశీ గడ్డపై భారత తొలి జనఔషధి కేంద్రాన్ని మారిషస్‌లో జైశంకర్ ప్రారంభించారు.
- 'భారత్‌లో ఏటా 30 నుంచి 40 లక్షల మంది ప్రజలు పాము కాటుకు గురవుతున్నారు. అందులో 50వేల మంది మర ణిస్తున్నారు.
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన రెండు రోజుల పాటు నిర్వహించే గవర్నర్ల సదస్సు న్యూఢిల్లీలో ఆగస్టు 2న ప్రారంభమైంది.
- తమిళనాడులోని సేలం, మల్లమూపంబట్టిలో ఏలియన్స్‌కు ఓ గుడిని నిర్మించారు.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లేందుకు గానూ చేపట్టనున్న ఇండో-యూఎస్ మిషన్‌కు గ్రూప్ కెప్టెన్ శుభాన్శు శుక్లాను ఎంపిక చేశారు.
- యూపీఎస్సీ నూతన చైర్‌పర్సన్‌గా మాజీ ఆరోగ్య కార్యదర్శి ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె యూపీఎస్సీ సభ్యురాలిగా ఉన్నారు.
- ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా రామెన్ దేకా ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ రమేశ్ సిన్హా ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.
- మణిపూర్ గవర్నర్‌గా లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ప్రమాణస్వీకారం చేశారు.
- తమిళనాడులో మాతాశిశు మరణాలు సున్నాగా నమోదైనట్టు తమిళనాడు ప్రభుత్వ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి సుప్రియా సాహు చెప్పారు.



- స్వాతంత్ర్య దినోత్సవం నుంచి హర్యానాలోని పాఠశాలల్లో 'గుడ్ మార్నింగ్' బదులు 'జై హింద్' చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిజి దేశపు అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు.
- బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత బుద్ధదేవ్ భట్టాచార్య (80) కన్నుమూశారు.
- విదేశాంగ మాజీ మంత్రి కే నట్వర్ సింగ్ (93) కన్నుమూశారు.
- బంగ్లాదేశ్‌లో ఇటీవల జరిగిన తిరుగుబాటు, అల్లర్ల వెనుక అమెరికా హస్తం ఉన్నదని మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపణలు చేశారు. ఆమె ప్రస్తుతం భారతదేశంలో తలదాచుకొంటున్నారు.
- దేశంలో మొట్టమొదటి 'రైస్ ఎటీఎం'ను ఒడిసా రాష్ట్రం భువనేశ్వర్ (మంచేశ్వర్)లో ప్రారంభించారు.
- మహిళల అభివృద్ధి కోసమే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశ పెట్టిందని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు, సినీ నటి ఖుష్బూ పేర్కొన్నారు.
- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు 2024 పై సమీక్షించేందుకు లోక్‌సభ నుంచి అధికార, ప్రతిపక్షానికి చెందిన 21 మంది సభ్యుల జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటైంది.
- బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రతిష్టాత్మక ఎయిర్‌పోర్ట్, ఫుడ్, బెవరేజ్‌తోపాటు హాస్పిటాలిటీ కాన్ఫరెన్స్ తదితర విభాగాల్లో ఏడు ప్రతిష్టాత్మక అవార్డులు దక్కాయి.
- 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఎర్రకోటపై వరుసగా 11వ సారి జాతీయ జెండాను మోదీ ఎగురవేసి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తర్వాత ఆ ఘనత సాధించిన తొలి ప్రధానిగా మోదీ రికార్డు నెలకొల్పారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, మైనారిటీ భద్రతలపై 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.
- 'నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్' (ఎన్ఐఆర్ఎఫ్) తాజా ర్యాంకుల్లో ఐఐటీ-మద్రాస్ మరోమారు ప్రథమ స్థానంలో నిలిచింది.
- తిరుపతి జిల్లా శ్రీహరికోట లోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఆగస్టు 16 ఉదయం 9.17 గంటలకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చేపట్టిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికిల్(ఎస్ఎస్ఎల్వీ) మూడో, చివరి డెవలప్‌మెంటల్ ఫ్లైట్(డీ3) ప్రయోగం విజయవంతమైంది.
- భారత ఆర్మీ, వాయుసేన సంయుక్తంగా ప్రపంచంలోనే మొదటి 'పోర్టబుల్ హాస్పిటల్'ను విజయవంతంగా ఒక మారుమూల ప్రాంతానికి తరలించారు. ఈ పోర్టబుల్ హాస్పిటల్‌ను తరలించేందుకు ఐఏఎఫ్ ఆధునాతన వ్యూహాత్మక సీ-130జే సూపర్ హెర్క్యూలస్ రవాణా విమానాన్ని వినియోగించింది.
- దేశంలో లౌకిక పౌర స్మృతి తక్షణ అవసరమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్)కు ఇస్రో అంతరిక్ష యాత్రను చేపట్టనుంది. ఈ యాత్ర కోసం ప్రధాన వ్యోమగామిగా భారత వైమానికదళ వింగ్ కమాండర్ కెప్టెన్ శుభాంశుశుక్లా ఎంపికయ్యారు.
- 'విజ్ఞాన్ ధార' పథకం కింద 11వ, 12వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇంటర్న్ షిప్‌లు, యూజీ, పీజీ, పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టరల్ రిసెర్చ్ విద్యార్థులకు ఫెలోషిప్‌లు అందిస్తారు.
- భారత్‌లో తొలి పునర్వినియోగ హైబ్రిడ్ రాకెట్ 'రుమీ-2024'ను తమిళనాడు స్టార్టప్ కంపెనీ 'స్పేస్ జోన్ ఇండియా' విజయవంతంగా ప్రయోగించింది.
- చంద్రుడి ఉపరితలం మొత్తం ఒకప్పుడు శిలాద్రవ సముద్రమే అనే వాదనను ఇస్రో ప్రయోగించిన చంద్రయాన్-3 డాటా ధ్రువీకరించింది.
- ప్రఖ్యాత బయోకెమిస్ట్, బెంగుళూరు ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్ గోవిందరాజన్ పద్మనాభన్‌ను విజ్ఞాన రత్న అవార్డుతో సత్కరించారు. రాష్ట్రపతిభవన్‌లో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈ పురస్కారాన్ని అందజేశారు.
- భారత్ నుంచి పారిపోయి మలేషియాలో ఆశ్రయం పొందుతున్న వివాదాస్పద మత బోధకుడు జకీర్ నాయక్ అప్పగింతకు మలేసియా ఆమోదం తెలిపింది.
- 2022, 2023కు సంబంధించి జాతీయ లతా మంగేష్కర్ అవార్డుకు వరుసగా ప్రముఖ సంగీత కారుడు ఉత్తమ్ సింగ్, గాయని కేఎస్ చిత్ర ఎంపికయ్యారు.



- భారత సైన్యం మాజీ చీఫ్ జనరల్ సుందరరాజన్ పద్మనాభన్ (83) కన్నుమూశారు.
- జలాంతర్గామి విధ్వంసక వ్యవస్థను భారత్‌కు విక్రయించేందుకు అమెరికా విదేశాంగమంత్రి బ్లింకెన్ ఆమోదం తెలిపారు.
- లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) చీఫ్‌గా చిరాగ్ పాశ్వాన్ తిరిగి ఎన్నికయ్యారు.
- నూతన జాతీయ విద్యా విధానం కింద తొలి విదేశీ విశ్వవిద్యాలయం సౌతాంప్టన్ వర్సిటీ క్యాంపస్ ఆఫ్‌షోర్ క్యాంపస్ గురుగ్రామ్‌లో ఏర్పాటు చేయనున్నారు.
- నేవీ డే సందర్భంగా 2023 డిసెంబర్ 4న సింధుదుర్గ్‌లో ఏర్పాటు చేసిన 35 అడుగుల ఎత్తయిన శివాజీ విగ్రహం ఈ నెల 26న కుప్పకూలింది.
- బహిరంగ ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం షీ-బాక్స్ పోర్టల్‌ను ప్రారంభించింది. దీనిని కేంద్ర మహిళ, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి ప్రారంభించారు.
- ముస్లింల వివాహ, విడాకుల రిజిస్ట్రేషన్ నమోదును తప్పనిసరి చేస్తూ అస్సాం శాసనసభ బిల్లును ఆమోదించింది.
- యాపిల్ నూతన సీఎఫ్ఓగా భారత సంతతికి చెందిన కెవన్ పరేఖ్‌ను నియమించింది.
- బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలుగా మాయావతి తిరిగి ఎన్నికయ్యారు.
- కేంద్ర ప్రభుత్వం లడఖ్‌లో ఐదు కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.
- వందేభారత్ స్లీపర్ ట్రైన్ కోసం బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్(బీఈఎంఎల్)లో తయారు చేస్తున్న బోగీల నమూనా ఫొటోలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ విడుదల చేశారు.
- 1976 తర్వాత ఆగస్టు నెలలో అరేబియా సముద్రంలో ఏర్పడిన తొలి తుఫానుకు అస్నాగా పేరు పెట్టారు.
- కేంద్ర పాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ ద్వీపశ్రేణికి రాజధానిగా ఉన్న పోర్ట్‌బ్లెయిర్ నగరం పేరును శ్రీవిజయపురంగా కేంద్ర ప్రభుత్వం మార్పు చేసింది



- దేశంలో 70 ఏళ్లు పైడిన అందరికీ ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన వర్తింపజేయాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.
- కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్' (ఐఐఎఫ్‌టీ) ప్రపంచస్థాయి బెస్ట్ బిజినెస్ స్కూల్‌లో చోటు దక్కించుకుంది.
- భారత్‌లో ప్రతి గంటకు 53 ప్రమాదాలు జరుగుతున్నాయని, 19 మరణాలు నమోదవుతున్నాయనని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తం చేశారు.
- చంద్రుడి ఉపరితలంపై 250కి పైగా సెస్మిక్ సిగ్నళ్లను చంద్రయాన్-3 గుర్తించింది. దీంతో ఇప్పటివరకు ఎక్కువ సెస్మిక్ సిగ్నళ్లను గుర్తించిన మిషన్‌గా చంద్రయాన్-3 నిలిచింది.
- తొలి కశ్మీర్ ముస్లిం ఐఎఎస్ అధికారి మహమ్మద్ షఫీ పండిట్ (80) కన్నుమూశారు.
- ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి గా ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ నివాస్‌లో జరిగిన కార్య క్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణ స్వీకా రం చేయించారు. ఆతిశీ ఢిల్లీకి ఎనిమిదో ముఖ్య మంత్రి కాగా, ఢిల్లీ పీఠాన్ని అధిష్టించిన మూడో మహిళగా, అత్యంత పిన్న వయస్కురాలైన సీఎంగా ఆమె రికార్డులకెక్కారు.
- భారత ఏవియేషన్ చరిత్రలో తేజస్ తొలి మహిళా ఫైటర్ పైలట్‌గా స్క్వాడన్ లీడర్ మోహనాసింగ్ నియమితులయ్యారు.
- దేశవ్యాప్తంగా గిరిజనుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు రూ.79,156 కోట్లతో ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదించింది.
- 1,643 కిలోమీటర్ల మేర విస్తరించిన భారత్- మయన్మార్ మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దుకు రూ.31,000 కోట్లతో కంచె వేయాలని కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది.
- వన్ నేషన్-వన్ ఎలక్షన్ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది.
- శాస్త్రీయ పరిశోధనలలో మరింత ప్రగతి కోసం 3 పరం రుద్ర సూపర్ కంప్యూటర్‌లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. వాతావరణం, వాతావరణ పరిశోధన శాస్త్రీయ పరిశోధన కోసం వీటిని రూపొందించారు.
- పిడుగులను ముందుగానే గుర్తించి హెచ్చరించేందుకు కేంద్ర ప్రభుత్వం 'దామిని లైటింగ్ అలర్ట్' అనే పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించింది. దీనిని 2020లో కేంద్ర భూవిజ్ఞాన శాఖ కింద పనిచేసే 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మీటియరాలజీ (ఐఐటీఎం)' రూపొందిం చింది.
- కోల్‌కతాలో దాదాపు 150 ఏళ్ల నుంచి కొనసాగుతున్న ట్రామ్ సేవలు త్వరలో కనుమరుగు కానున్నాయి.
- మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత జట్టు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి ఆసియా క్రికెట్ కౌన్సిల్ తొలిసారిగా నిర్వహిస్తున్న టోర్నీని సొంతం చేసుకున్నది.
- ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ అత్యున్నత గౌరవ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'ను అందుకున్నారు. విదేశాల అత్యున్నత నాయకులకు, రాజ కుటుంబాల సభ్యులకు స్నేహానికి గుర్తుగా ఈ పురస్కారాన్ని అందిస్తారు. గత 43 ఏండ్లలో భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం ఇదే ప్రథమం.

- భారత రక్షణ, పరిశోధనా సంస్థ డీఆర్డీవో నాల్గోతరం షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ (VSHORADS) మిస్సైల్‌ను రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లోని అటామిక్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించింది. ఈ మిస్సైల్ శత్రువుల విమానాలు, డ్రోన్స్ సహా ఇతర టార్గెట్స్ సహా తక్కువ ఎత్తులో ఎదుర్కొనేం దుకు ఉపయోగపడుతుంది. ఇప్పటికే భారత్ ఈ ఏడాది మేలో స్వదేశీ రుద్రమ్-II ఎయిర్-టు గ్రౌండ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది.
- వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది
- ఎన్నికల ప్రచార వ్యూహ కర్త ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీని ఏర్పాటు చేశారు.
- మహారాష్ట్ర ప్రభుత్వం ఆవును 'రాజ్యమాత'గా ప్రకటించింది.
- శబరిమల అయ్యప్ప ప్రసాదం అరవణలో మోతాదుకు మించి క్రిమి సంహారకాలు కలిశాయి. దీంతో ఇప్పటి వరకు తయారు చేసిన అరవణ ప్రసాదం డబ్బాలను ఎరు వుగా మార్చనున్నారు. శబరిమల అయ్యప్ప దేవాల యంలో 6.65 లక్షల కంటైనర్లలో ఈ ప్రసాదం ఉంది. వీటిని గత ఏడాదిగా వాడకుండా అలాగే ఉంచేశారు. ప్రసాదం తయారీలో ఉపయోగించిన యాలకుల్లో ఆమోదించదగ్గ స్థాయి కన్నా అధిక మోతాదులో క్రిమిసంహారకాలు కలిసినట్టు ఆరోపణలు వచ్చాయి.
- జాతీయ చలనచిత్ర అవార్డుల కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తికి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో రాష్ట్రపతి సత్కరించారు. బెస్ట్ చైల్డ్ అవార్డు శ్రీపత్‌కు దక్కింది. ఏఆర్ రెహమాన్‌కి జాతీయ చలనచిత్ర పురస్కారం లభించింది. ఇది రెహమాన్‌కి ఏడో జాతీయ చలనచిత్ర పురస్కారం కావడం విశేషం. పొన్నియన్ సెల్వన్ -1 చిత్రానికి బ్రహ్మాస్త్ర చిత్రానికి రజత కమలం అవార్డు, ఉత్తమ హిందీ చిత్రం గుల్‌మొహార్‌కు ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా రాహుల్ వీ చిట్టెల అవార్డును అందు కున్నారు. ఉత్తమ నటుడిగా రిషబ్‌శెట్టి (కాంతార), ఉత్తమ నటిగా నిత్యమేనన్ '(తిరుచిత్రబలం), ఉత్తమ నటిగా మానసి ఫరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్) అవార్డులను అందుకున్నారు. ఉత్తమ తెలుగుచిత్రం (కార్తికేయ2) నుంచి దర్శకుడు చందూ ముండేటి, నిర్మాత అభిషేక్ అగర్వాల్ అందుకున్నారు. కోవిడ్ 19 కారణంగా అవార్డులు ఆలస్యమైన విషయం తెలిసిందే. మలయాళ చిత్రం అట్టంలకు ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డు దక్కింది.
- దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్ రతన్ టాటా కన్నుమూశారు.
- టాటా ట్రస్ట్ చైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు.
- 90 స్థానాలు ఉన్న హర్యానా అసెంబ్లీలో బీజేపీ 48 స్థానాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ 37 సీట్లకే పరిమితమైంది. ఈ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ వరుసగా రాష్ట్రంలో మూడోసారి అధికారం చేపట్టబోతోంది. నయాబ్ సింగ్ సైనీ రాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.
- భారత మాజీ క్రికెటర్ అజయ్ జడేజా నవానగర్ రాజ్యపు మహారాజుగా సింహాసనాన్ని అధిష్ఠించారు.
- 19వ ప్రపంచ ఆకలి సూచీ-2024లో భారత్ 105వ స్థానంలో ఉంది. ఐర్లాండ్‌కు చెందిన కంసర్న్ వరల్డ్ వైడ్, జర్మనీకి చెందిన వెల్త్ హంగర్ లైఫ్ సంస్థలు సంయుక్తంగా ఈ సూచీని విడుదల చేశాయి. ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంక, అంతర్గత సంక్షోభాలను ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్, మయ న్మార్‌తో పాటు నేపాల్ లాంటి మన పొరుగు దేశాలు ఈ సూచీలో భారత్ కంటే మెరుగైన స్థానంలో ఉన్నాయి. ఈ సూచీలో భారత్‌ను 29.3 స్కోర్‌తో 'ఆందోళనకర' విభా గం లో చేర్చారు. చైల్డ్ వేస్టింగ్ రేటు (పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం)లో 18.7 శాతంతో ప్రపం చంలోనే భారత్ మొదటి స్థానంలో ఉంది. చైల్డ్ స్టంటింగ్ రేట్ (పిల్లల్లో



వయసుకు తగ్గట్టుగా ఎదుగుదల లేకపోవడం) భారత్‌లో 35.5 శాతం ఉండగా, ఐదేళ్ల లోపు చిన్నారుల మరణాల రేటు 2.9 శాతంగా ఉంది.
- ఆర్బీఐ వరుసగా పదోసారి రెపో రేటును 6.5 శాతంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ ద్రవ్యపరపతివిధానంలో ప్రకటించారు.
- హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 39.94 శాతం ఓట్లు పోలవ్వగా, కాంగ్రెస్ పార్టీకి 39.09 శాతం ఓట్లు పడ్డాయి.
- పదేళ్ల తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్ ఎన్నికల్లో ఇండియా కూటమికి 90 స్థానా లకు గానూ 49 స్థానాలలో గెలిచింది.
- 2017 ఫిబ్రవరి 15వ తేదీన పీఎస్ఎల్వీ-సీ37ను లాంచ్ చేశారు. దాంట్లో కార్టోశాట్-2డీని ప్రధాన పేలోడ్‌గా తీసుకెళ్లారు. 103 శాటిలైట్లను కో-ప్యాసిం జెర్స్‌గా తీసుకెళ్లారు. 104 ఉపగ్రహాలను ఒకేసారి నింగిలోకి పంపి ఆ పరీక్ష ద్వారా ఇస్రో చరిత్ర సృష్టిం చింది. శాటిలైట్లను నిర్దేశిత కక్ష్యలో విడిచిపెట్టిన తర్వాత ఆ రాకెట్‌కు చెందిన అప్పర్ స్టేజ్ పీఎస్4

## బడ్జెట్ సమగ్ర స్వరూపం



(రూ.కోట్లలో)

| | 2022-2023 వాస్తవ గణాంకాలు | 2023-2024 సవరించిన అంచనాలు | 2023-2024 తాత్కాలిక వాస్తవ గణాంకాలు | 2024-2025 బడ్జెట్ అంచనాలు |
|---|---|---|---|---|
| 1. రెవెన్యూ వసూళ్లు | 23,83,206 | 26,99,713 | 27,28,412 | 31,29,200 |
| 2. పన్ను ఆదాయం | 20,97,786 | 23,23,918 | 23,26,524 | 25,83,499 |
| 3. పన్నేతర ఆదాయం | 2,85,421 | 3,75,795 | 4,01,888 | 5,45,701 |
| 4. మూలధన వసూళ్లు | 18,09,951 | 17,90,773 | 17,14,130 | 16,91,312 |
| 5. రుణాల తిరిగి వసూళ్లు | 26,161 | 26,000 | 27,338 | 28,000 |
| 6. ఇతర మూలధన వసూళ్లు | 46,035 | 30,000 | 33,122 | 50,000 |
| 7. అప్పులు, ఇతర వసూళ్లు | 17,37,755 | 17,34,773 | 16,53,670 | 16,13,312 |
| 8. మొత్తం వసూళ్లు | 41,93,157 | 44,90,486 | 44,42,542 | 48,20,512 |
| 9. మొత్తం వ్యయం | 41,93,157 | 44,90,486 | 44,42,542 | 48,20,512 |
| 10. రెవెన్యూ ఖాతా | 34,53,132 | 35,40,239 | 34,94,036 | 37,09,401 |
| 11. వడ్డీ చెల్లింపులు | 9,28,517 | 10,55,427 | 10,63,871 | 11,62,940 |
| 12. మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు | 3,06,264 | 3,21,190 | 3,03,787 | 3,90,778 |
| 13. మూలధన ఖాతా | 7,40,025 | 9,50,246 | 9,48,506 | 11,11,111 |
| 14. రెవెన్యూ లోటు (10-1) | 10,69,926 (4.0%) | 8,40,527 (2.8%) | 7,65,624 (2.6%) | 5,80,201 (1.8%) |
| 15. ప్రభావిత రెవెన్యూ లోటు (14-12) | 7,63,662 (2.8%) | 5,19,337 (1.8%) | 4,61,837 (1.6%) | 1,89,423 (0.6%) |
| 16. ద్రవ్య లోటు9-(1+5+6) | 17,37,755 (6.4%) | 17,34,773 (5.8%) | 16,53,670 (5.6%) | 16,13,312 (4.9%) |
| 17. ప్రాథమిక లోటు (16-11) | 8,09,238 (3.0%) | 6,79,346 (2.3%) | 5,89,799 (2.0%) | 4,50,372 (1.4%) |

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో జూలై 23న 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తొమ్మిది రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. మొత్తం 48.21 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించగా.. వివిధ మార్గాల ద్వారా ఆదాయం 32.07 (పన్నుల ఆదాయం రూ.28 లక్షలు కోట్లు.. పన్నేతర ఆదాయం రూ.4 లక్షలు) లక్షల కోట్లుగా ద్రవ్య లోటు 4.9 శాతంగా పేర్కొన్నారు. పేదలు, రైతులు, యువత, నిరుద్యోగులు, మహిళలపై ప్రత్యేక దృష్టి సారించారు.**

* కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. వరుసగా 7 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా రికార్డును నెలకొల్పారు.

# అంతర్జాతీయం

రౌండప్ 2024

కూడా కక్ష్యలోనే ఉండిపోయింది. ఆ స్పేస్ విడిభాగం ప్రస్తుత ఆర్బిటాల్ ఆల్టిట్యూడ్ తగ్గిపోవటం, భూ వాతావరణంలో ఉన్న ఆయస్కాంత శక్తి క్షీణించ టంతో అక్టోబర్ ఆరో తేదీన పీఎస్ఎల్వీ రాకెట్ ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో కూలిపోయింది.
- జమ్ముకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేశారు.
- జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) నూతన చైర్ పర్సన్‌గా విజయకిశోర్ రహత్కర్ నియమితులయ్యారు.
- ఉద్యోగ రాజ్య బీమా(ఈఎస్ఐ)ను ఆయుష్మాన్ భారత్ పీఎం-జేఏవైలో కలపాలని ఈఎస్ఐసీ వైద్య ప్రయోజన మండలి నిర్ణయించింది.
- యూఎస్, యూకే, ఈయూకు చెందిన శాశ్వత నివాస కార్డులు(పీఆర్‌సీ) లేదా వీసాలు కలిగిన భారతీయులకు యూఏ ఈ 14 రోజుల వీసా ఆన్ అరైవల్ (ఎయిర్ పోర్ట్‌లోనే వీసా జారీ చేయడం) విధానాన్ని ప్రారంభించింది. సుమారు 35 లక్షల మంది భారతీయులు నివసిస్తున్న యూఏఈ-భారత్ మధ్య పెరుగుతున్న భాగస్వామ్యంలో భాగంగా యూఏఈ ఈ నిర్ణయం తీసుకుంది.
- బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని సమర్థంగా అమలు చేయడానికి సుప్రీం కోర్టు మార్గదర్శకాలను విడుదల చేసింది. పర్సనల్ లాతో సంబంధం లేకుండా దీనిని అమలు చేయాలని పేర్కొంది.
- రైలు టికెట్ల అడ్వాన్స్ బుకింగ్‌ను 120 రోజుల నుంచి 60 రోజులకు కుదిస్తూ రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంది. నవంబరు 1 నుంచి ఇది అమలులోకి వస్తుంది.
- హర్యానా ముఖ్యమంత్రిగా వరుసగా రెండోసారి ఓబీసీ నేత నాయబ్ సింగ్ సైనీ ప్రమాణ స్వీకారం చేశారు.
- పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఏ రాజ్యాంగబద్ధతను సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించింది.
- బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు 45 మందిపై బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది.
- ప్రపంచంలోనే అతి చిన్న వాషింగ్ మెషీన్‌ను తయారుచేసిన భారతీయుడు సెబిన్ సాజి గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించాడు.
- జమ్ముభారత్-చైనా మధ్య తూర్పు లధక్‌లో వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వద్ద గత కొన్నేళ్ల నుంచి కొనసాగుతున్న ప్రతిష్ఠంభనపై ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఎల్ఏసీ వెంబడి గస్తీని పునరుద్ధరించాలని, అందుకు అనుగుణంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరించాలని నిర్ణయిం చాయి. తూర్పు లధక్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్ , డెప్సాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నాయి.
- భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితుల య్యారు.
- 6.6 కోట్ల ఏళ్ల కిందటే చీమలు వ్యవసాయాన్ని చేశాయి. ఇప్పటికీ చేస్తున్నాయి. భూమి మీద వ్యవసాయం చేసిన తొలి జీవిగా చీమ నిలిచింది. ఈ విషయాన్ని అమెరికాలోని స్మిత్‌సోనియన్స్ నేషనల్ మ్యూజియమ్ ఆఫ్ నేచురల్ హిస్టరీ పరిశోధకులు తమ తాజా అధ్యయనం ద్వారా గుర్తించారు.
- వందే భారత్ స్లీపర్ కోచ్‌లను చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్) బుధవారం ఆవిష్కరించింది.
- ఇండస్ట్రియల్ ఆల్కహాల్ (స్పిరిట్) ఉత్పత్తి, తయారీ, సరఫరాపై నియంత్రణ అధికారం రాష్ట్రాలకే ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.
- లధఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, రాజ్యాంగం లోని ఆరో షెడ్యూల్‌లో చేర్చాలని పట్టుబడుతున్న పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ కేంద్రం హామీతో నిరాహార దీక్ష విరమించారు.
- ఫ్రాన్స్‌లోని ఈఫిల్ టవర్ స్ఫూర్తితో దాన్ని పోలిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన వెదురు టవర్‌ను ఛత్తీస్‌గఢ్‌లో నిర్మించారు.దీని ఎత్తు 140 అడుగులు.
- దేశంలో పశుసంపదపై సమగ్ర సమాచారాన్ని తెలుసుకునేందుకే కేంద్ర ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ 21వ పశుగణన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. ప్రతి ఐదేళ్లకోసారి దేశంలో పశు సంపదను లెక్కించడం 1919 నుంచి జరుగుతున్నది. చిట్టచివరగా 2018లో 20వ పశుగణన నిర్వహించారు.
- ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి డీఆర్‌డీవో హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది 1500 కిలోమీటర్లకు మించిన వివిధ పే లోడ్లను సునా యాసంగా లక్ష్యానికి తీసుకెళ్లగలదు.
- అందరూ మహిళలే పనిచేసే బస్ డిపో దేశంలోనే తొలిసారిగా ఢిల్లీలో ప్రారంభమైంది. సఖి డిపో పేరు న ఏర్పాటు చేసిన సరోజినీనగర్ డిపోను రవాణా శాఖ మంత్రి కైలాశ్ గెహ్లాట్ ప్రారంభించారు.
- స్పేస్ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ జీశాట్-ఎన్2 ఉప గ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. స్పేస్ఎక్స్ రాకెట్‌ని ఉపయోగించు కొని ఇస్రో చేపడుతున్న తొలి వాణిజ్యపరమైన ఉపగ్రహ ప్రయోగం. జీశాట్-ఎన్2 శాటిలైట్ విమానాల్లో ఇంటర్నెట్ సేవలందించేందుకు ఉపయోగపడుతుంది.
- శిరోమణి అకాలీ దళ్ పార్టీ అధ్యక్ష పదవికి సుఖ్‌బీర్ సింగ్ బాదల్ రాజీనామా చేశారు.
- ప్రపంచవ్యాప్తంగా 2022లో నమోదైన మొత్తం 82.8 కోట్ల మధుమేహం కేసుల్లో నాలుగో వంతుకు పైగా భారత్‌లో నమోదయ్యాయని లాన్సెట్ నివేదిక వెల్లడించింది.
- పినాకా వెపన్ సిస్టమ్‌ను డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది.
- ఢిల్లీ నగర మేయర్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీపై విజయం సాధించింది. 256 ఓట్లలో 133 ఓట్లు ఆప్ అభ్యర్థి మహేశ్ ఖీచికి లభించాయి.
- సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్‌గా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు.
- బీహార్‌లోని దర్భంగాలో ఎయిమ్స్ వైద్యశాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.
- భారతదేశాన్ని ప్రపంచ డ్రోన్ హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
- లింబల్ స్టెమ్ సెల్ డెఫిషియెన్సీ(ఎల్ఎస్‌సీడీ) సమ స్యతో కంటిచూపు కోల్పోయిన వారి కోసం జపాన్ లోని ఒసాకా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు సరికొత్త చికిత్స విధానాన్ని రూపొందించారు.
- సుప్రీంకోర్టు 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా బాధ్యతలు స్వీకరించారు.
- కేంద్ర-రాష్ట్రాలు, వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారం కోసం అంతర్రాష్ట్ర మండలిని కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించింది.
- 'గరుడ శక్తి' పేరిట భారత్, ఇండోనేషియా ప్రత్యేక బలగాలు ఉమ్మడి విన్యాసాలు ప్రదర్శించాయి.
- రంజీ ట్రోఫీ చరిత్రలో హర్యానా యువ పేసర్ అన్షుల్ కంబోజ్ ఒకే ఇన్నింగ్స్‌లో 10కి 10 వికెట్లు పడగొట్టి అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు.
- భారత్‌కు చెందిన తృష్ణా రే 'మిస్ టీన్ యూనివర్స్-2024' కిరీటాన్ని దక్కించుకున్నారు.

**రౌండప్2024 ...**
**జాతీయ అంశాలు వచ్చే సంచికలో..**



# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**డిసెంబరు 16 - డిసెంబరు 22**

- భారతీయ ఇతిహాస గ్రంధాలు రామాయణం , మహాభారతం పుస్తకాలను అరబిష్ భాషలో తర్జుమా చేశారు. వీటిని దుబాయ్‌లో విడుదల చేశారు.
- గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 77 మంది మరణించారు.
- అమెరికాలో జరిగిన 9/11 దాడుల తరహాలో రష్యాకు చెందిన కజాన్ నగరంలోని బహుళ అంతస్తుల భవనాలపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులు నిర్వహించింది.
- కీలకమైన ద్రవ్య వినిమయ బిల్లుకు ప్రతినిధుల సభ చివరి క్షణంలో ఆమోదం తెలిపింది. అనంతరం సెనెట్ ఆమోదం లభించడంతో అమెరికా షట్‌డౌట్ గండం నుంచి తప్పించుకుంది.
- చెన్నైలో జన్మించిన ఇండియన్ అమెరికన్ టీనేజర్ కెయిట్లిన్ శాండ్రా నెయిల్ (19) మిస్ ఇండియా యూఎస్ఏ 2024 కిరీటాన్ని కైవసం చేసుకున్నారు.
- తమ దేశంలో పర్యటించాలనుకునే భారతీయులకు రష్యా 2025 నుంచి 'వీసా-ఫ్రీ-ఎంట్రీ'కి అవకాశం కల్పిస్తున్నట్టు ప్రకటించింది.
- కెనడా ఉప ప్రధాని, ఆర్థిక మంత్రి క్రిస్టియా ఫ్రీల్యాండ్ తన పదవికి రాజీనామా చేశారు.
- ఇస్లామిక్ డ్రెస్ కోడ్‌ను పాటించని మహిళలను శిక్షించడానికి ఉద్దేశించిన వివాదాస్పద హిజాబ్ చట్టం అమలును ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌కు చెందిన సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సస్పెండ్ చేసింది.
- భూమిలోపల భారీ హైడ్రోజన్ నిల్వలు ఉన్నట్టు అమెరికాలోని జియోలాజికల్ సర్వే అధ్యయనంలో తేలింది.
- ప్రపంచ ధ్యాన దినోత్సవంలో భాగంగా న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ వద్ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ నేతృత్వంలో డిసెంబరు 22న జరిగిన ప్రత్యక్ష ధ్యాన కార్యక్రమం అత్యధిక వీక్షకులు పాల్గొన్న కార్యక్రమంగా ప్రపంచ రికార్డులను తిరగ రాసింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ , ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ , వరల్డ్ రికార్డ్ యూనియన్‌లో స్థానం దక్కించుకుంది.
- టిక్‌టాక్ చైనీస్ యాప్‌ను అల్బేనియా నిషేధించింది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల కువైట్ పర్యటనలో కమ్యూనిటీ ప్రోగ్రామ్ 'హలా మోదీ'ని ఉద్దేశించి ప్రసంగించారు.

## రాష్ట్రీయం

**డిసెంబరు 16 - డిసెంబరు 22**

- సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు.
- తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలు 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహిస్తారు.

**తెలంగాణ సెట్ల కన్వీనర్లు ..**

➢ టీజీ ఎప్‌సెట్ - ప్రొఫెసర్ బీ డీన్ కుమార్(జేఎన్‌టీయూ హెచ్)
➢ టీజీ పీజీసెట్ - ప్రొఫెసర్ అరుణ కుమారి(జేఎన్‌టీయూహెచ్)
➢ టీజీ ఐసెట్ -ప్రొఫెసర్ అలువాల రవి(మహాత్మా గాంధీ యూనివర్సిటీ)
➢ టీజీ ఈసెట్ - ప్రొఫెసర్ పీ చంద్రశేఖర్(ఉస్మానియా యూనివర్సిటీ)
➢ టీజీ లాసెట్, టీజీ పీజీఎల్‌సెట్ - ప్రొఫెసర్ బీ విజయలక్ష్మీ(ఉస్మానియా యూనివర్సిటీ)
➢ టీజీ ఎడ్‌సెట్ - ప్రొఫెసర్ బీ వెంకట్రామ్ రెడ్డి(కాకతీయ యూనివర్సిటీ)
➢ టీజీ పీఈసెట్ - ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్(పాలమూరు యూనివర్సిటీ)






## జాతీయం

**డిసెంబరు 16 - డిసెంబరు 22**

- ఉత్తర ప్రదేశ్‌లోని సంభల్ జిల్లాలో ఇటీవల వెలుగులోకి వచ్చిన కల్కి విష్ణు ఆలయంలో పురాతన బావిని కనుగొన్నారు.
- ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ సీసాల్లోని నానో ప్లాస్టిక్‌లు యాంటీ బయాటిక్ నిరోధకతను పెంచే ప్రమాదం ఉందని మొహాలీలోని సూక్ష్మ శాస్త్ర, సాంకేతిక సంస్థ(ఐఎన్ఎస్‌టీ) తెలిపింది.
- ఐక్యరాజ్య సమితి అంతర్గత న్యాయమండలి చైర్‌పర్సన్‌గా సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ మదన్ బి లోకూర్ నియమితులయ్యారు.
- జమిలి ఎన్నికలకు వీలు కల్పించే రెండు బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)కి పంపిస్తూ లోక్‌సభలో తీర్మానం చేశారు.
- హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ అధ్యక్షుడు ఓం ప్రకాశ్ చౌతాలా కన్నుమూశారు. ఈయన మాజీ ఉప ప్రధాని దేవీలాల్ కుమారుడు.
- రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌పై విపక్షాలు ఇచ్చిన అభిశంసన తీర్మానం నోటీస్‌ను సభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ కొట్టివేశారు.
- ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణను సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. తెలుగులో ఆయన రాసిన దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికిగానూ ఈ అవార్డు లభించింది,




- ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని 2025 జనవరి నుంచి ఉత్తరాఖండ్‌లో అమలు చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ ప్రకటించారు.
- పంటల కనీస మద్దతు ధరలకు (ఎంఎస్పీ) చట్టబద్ధత కల్పించాలని పార్లమెంటరీ స్థాయి సంఘం కేంద్రానికి సిఫారసు చేసింది.
- శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు చేరుకున్నారు.
- ప్రఖ్యాత తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ (73)కన్నుమూశారు.
- భారత్‌లో ఆర్థిక అసమానతలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ధనవంతులపై ఎక్కువ పన్నులు విధించాలని ఫ్రెంచ్ ఆర్థికవేత్త, 'కాపిటల్ ఇన్ ది ట్వెంటీ ఫస్ట్ సెంచరీ' పుస్తక రచయిత థామస్ పికెట్టి సూచించారు.
- మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత జట్టు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి ఆసియా క్రికెట్ కౌన్సిల్ తొలిసారిగా నిర్వహిస్తున్న టోర్నీని సొంతం చేసుకున్నది.
- టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాడు.
- ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ అత్యున్నత గౌరవ పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'ను అందుకున్నారు. విదేశాల అత్యున్నత నాయకులకు, రాజ కుటుంబాల సభ్యులకు స్నేహానికి గుర్తుగా ఈ పురస్కారాన్ని అందిస్తారు. గత 43 ఏండ్లలో భారత ప్రధాని కువైట్‌లో పర్యటించడం ఇదే ప్రథమం.
- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సివిల్ సర్వీసెస్ 2024 మెయిన్ పరీక్షల ఫలితాలలో మొత్తం 2,845 మంది అభ్యర్థులు తదుపరి దశ ఇంటర్వ్యూకు ఎంపికయ్యారు. ఇంటర్వ్యూలు 2025 జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూ తేదీ, సమయంకు సంబంధించిన పూర్తి వివరాలకు యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ upsc.gov.in చూడండి.

# కరెంట్ అఫైర్స్

**1. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

A. ఐ ఎన్ ఎస్ నిర్దేశక్ సర్వే నౌక తయారీ 2020 డిసెంబరు 1 న ప్రారంభించారు
B. దీని యొక్క పొడవు 110 మీటర్లు , బరువు 3800 టన్నులు కలదు
C. సముద్రంలో 25 రోజులకు పైగా ఈ నౌక పనిచేయగలదు. 18 నాటికల్ మైళ్ళ గరిష్ట వేగంతో ప్రయాణిస్తుంది

1. A మాత్రమే 2. B మాత్రమే
3. A,B మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**2. ఈ క్రింది వాటిలో సరైన దానిని ఎంచుకోండి?**

1. భారతీయులకు 2025 నుండి వీసా ఫ్రీ ఎంట్రీ ని రష్యా అధికారికంగా ప్రకటించింది.
2. రష్యా ప్రకటించిన వీసా రహిత ప్రవేశ దేశాల జాబితాలో భారత్ తో పాటు 62 దేశాలు ఉన్నాయి
3. 2023 లో రికార్డ్ స్థాయిలో 60 వేల మంది భారతీయులు మాస్కోను సందర్శించారు. ఇది 2022 కంటే 26% శాతం ఎక్కువ.
4. రష్యా కు ప్రయాణించే కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉంది

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2,3 మాత్రమే 4. 1,2,3,4 మాత్రమే

**3. దయానా అవార్డు -2024 కు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించండి?**

1. హర్యానాలోని గురుగ్రామ్ కు చెందిన అన్వి కుమార్ అవార్డుకు ఎంపిక అయ్యారు
2. అన్వి కుమార్ మైండ్ కాన్వాస్ కార్యక్రమం ద్వారా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి కృషి చేశారు.
3. వెల్స్ ప్రిన్సెస్ డయానా స్మారకార్థం ఈ పురస్కారాన్ని 1999లో ఏర్పాటు చేశారు.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**4. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 612 వ సెంట్రల్ బోర్డు సమావేశాన్ని ఇటీవల ఎక్కడ నిర్వహించారు?**

1. చెన్నై 2. లక్నో 3. గువాహటి 4. ఢిల్లీ

**5. రక్షణ, స్పేస్ రంగానికి సంబంధించిన స్టార్టప్ సంస్థ ఎన్ -స్పేస్ టెక్ రూపొందించిన తొలి UHF కమ్యూనికేషన్ పెలోడ్ ను ఇస్రోకు చెందిన ఏ మిషన్ లో ప్రయోగించనున్నారు?**

1. PSLVC-59 2. PSLVC-55
3. PSLV-C60 4. PSLV- C58

**6. వన్ ర్యాంక్ వన్ పెన్షన్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంవత్సరం?**

1. నవంబర్ 7,2014 2.నవంబర్ 7,2015
3.డిసెంబర్ 15,2015 4. డిసెంబర్ 12,2015

**7. కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్‌ల సంఖ్య వరుసక్రమాన్ని గుర్తించండి?**

1. 601,946 2. 906,601
3. 601,956 4. 906,607

**8. ప్రస్తుతం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి ఎవరు?**

1. భూపేందర్ యాదవ్ 2. అశ్విని వైష్ణవ్
3. రామ్మోహన్ నాయుడు
4. భూపతి రాజు శ్రీనివాస వర్మ

**9. దేశవ్యాప్తంగా రూ. 5,500 కోట్లు రూపాయలతో 23 రహదారులను ఈ -హైవేలుగా మార్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనిలో భాగంగా ఎన్ని కిలోమీటర్లకు ఒక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు?**

1. 30 2. 45 3. 25 4. 15

**10. జాతీయ రహదారులను ఈహైవేలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్రం నాలుగు విడతలలో వివిధ ప్రాంతాల జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తుంది. ఇందులో చెన్నై - తిరుచ్చి రహదారిని ఎన్నో విడతలో ఈ హైవేగా మార్చేందుకు పనులు చేపట్టారు?**

1. మొదటి విడత 2. రెండవ విడత
3. మూడవ విడత 4. నాల్గవ విడత

**11. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. దేశంలో విద్యుత్ వాహనాల సంఖ్య గడిచిన మూడేళ్లలో భారీగా పెరిగింది.
2. 2022 లో 10.25 లక్షల వాహనాలు అమ్ముడైతే. 2023లో ఆ సంఖ్య 15.32 లక్షలకు పెరిగింది
3. 2024 లో లక్షకు పైగా వాహనాలు అమ్ముడైన రాష్ట్రాలు లో ఉత్తరప్రదేశ్, బీహార్, కర్ణాటక మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి.
4. 2024 లో ఆంధ్రప్రదేశ్లో అమ్ముడైన ఎలక్ట్రిక్ వాహనాలు 55,925.

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,2,3 మాత్రమే 4. 1,2,3,4 మాత్రమే

**12. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుకు సంబంధించి క్రింది వాటిలో సరైన అంశాలు గుర్తించండి?**

1. పెనుగొండ లక్ష్మీనారాయణ రాసిన దీపిక అనే అభ్యుదయ వ్యాస సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.
2. హిందీ రచయిత్రి గగన్ గిల్, ఆంగ్ల రచయిత్రి ఈస్టారిన్ కిరె సహా 21 మందికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలు లభించాయి.
3. 2025 మార్చి 8 న ఈ అవార్డులు ప్రధానం చేయనున్నారు

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**13. 2024 డిసెంబర్ 18 న ఐఎన్ ఎస్ నిర్దేశక్ నౌకను జాతికి అంకితం చేసినవారు ఎవరు?**

1. ప్రధాని నరేంద్ర మోదీ 2. హోంమంత్రి అమిత్ షా
3. రక్షణ శాఖ మంత్రి - రాజ్ నాథ్ సింగ్
4. రక్షణ శాఖ సహాయ మంత్రి - సంజయ్ సెత్

**జవాబులు :** 1)4, 2)4, 3)4, 4)3, 5)3, 6)2, 7)3, 8)4, 9)1, 10)1, 11)4, 12)4, 13)4



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**